
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :239 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 12 గురువారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur




## ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

### సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం

### శరద్ పవార్ తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ



**న్యూఢిల్లీ, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. అవకతవకలు, అనుమానాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కూటమి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మధ్య మంగళవారం జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

వివరాలు 12లో

## కాజీపేట స్టేషన్‌ను అభివృద్ధి చేస్తాం

### మంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ,డిసెంబర్11 తెలుగు వెలుగు:**

కాజీపేట రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేస్తున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో బుధవారం ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ విషయాన్ని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నామన్నారు. దాంట్లో కాజీపేట రైల్వే స్టేషన్ కూడా ఉన్నట్లు చెప్పారు. తెలంగాణకు రైల్వే నిధుల కేటాయింపు పెంచినట్లు మంత్రి చెప్పారు. ఆ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో 5336 కోట్లు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. యూపీఏ పాలన సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి కూడా ఆ స్థాయిలో నిధులు రాలేదన్నారు.

వివరాలు 2లో



## 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

### కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నామన్నారు. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలుమోపుతారన్నారు. ఫిబ్రవరి 27న తిరువనంతపురంలో గగన్‌యాన్ మిషన్‌ను సంబంధించిన వ్యోమగాముల పేర్లను ప్రకటించిన అనంతరం.. ప్రధాని నరేంద్ర మోదీ 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని చెప్పారు.

వివరాలు 2లో

## ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతిపాలు



- కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస
- ఆడబిడ్డల నుంచి ప్రతివర్గం అరిగోస పడుతోంది
- చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారు
- మీ తీరు చూసి రాష్ట్ర ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు
- సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ..
- ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, డిసెంబర్11తెలుగు వెలుగు:**

చేతి గుర్తుకు ఓటేస్తే చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని అన్నారు. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని మండిపడ్డారు. సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ పేజీ తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చి చెప్పారని కేటీఆర్ అన్నారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేసి సీఎం చేతిలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్రే వహిస్తారా అని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్లుగా సాగుతున్న మీ పాలన తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని తెలిపారు.

వివరాలు 2లో

## కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

### అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు

### బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది

### తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం

### కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు



**హైదరాబాద్, డిసెంబర్11తెలుగు వెలుగు:**

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది.

వివరాలు 2లో

## తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

### రేవంత్ రెడ్డి ఉద్యమంలో పాల్గొనలేదు

- చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు
- తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు
- డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటనకు కారణం కేసీఆర్
- ఎవరో దయతోనో తెలంగాణ రాష్ట్రం రాలేదు
- తెలంగాణ ఉద్యమం, అమరులను అవమానపరుస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, డిసెంబర్11తెలుగు వెలుగు:**



వివరాలు 12లో

## రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

### యూపీఎస్సీ మెయిన్స్ లో 20 మంది ఉత్తీర్ణత

### మెయిన్స్ లో ఉత్తీర్ణులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



**హైదరాబాద్, డిసెంబర్11తెలుగు వెలుగు:**

యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది.

వివరాలు 12లో

## 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం పూర్తి

### విమానాశ్రయాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి

### మరో పదేళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్11తెలుగు వెలుగు:**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం విమానాశ్రయాల అభివృద్ధికి కృషి చేస్తుందని, మరో పదేళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## మానవాళిని కబళిస్తున్న కర్బన ఉద్గారాలు ..

కర్బన ఉద్గారాలు అనేక రకగాల అనర్థాలకు హేతువు అవుతున్నాయి. భూతాపం పెరిగిపోవడానికి, వరదలు, తుపానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించడానికి ప్రధాన కారణం వాతావరణంలోకి వెలువడుతున్న ఈ కర్బన ఉద్గారాలే. అడవుల నరికివేత, గనుల తవ్వకం, బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలు, ఉక్కు, సిమెంట్ కర్మాగారాలు, వంటచెరకు వినియోగం..ఇవన్నీ కర్బన ఉద్గారాలు పెరగడానికి కారణమవుతున్నాయి. ఫలితంగా, వాతావరణ సమతుల్యత రోజు రోజుకు మరింతగా దెబ్బతింటోంది. ఈ కర్బన ఉద్గారాల వల్ల భూమి పొడిబారుతోందంటూ వెలువడిన ఓ తాజా అధ్యయనం.. మానవాళికి పొంచి ఉన్న పెనుముప్పును కళ్లకు కడుతోంది. సౌదీ అరేబియాలోని రియాద్‌లో రెండు రోజుల క్రితం ఎడారీకరణ నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై జరిగిన ఐక్య రాజ్యసమితి సదస్సు (యుఎన్ సిసిడి) ఓ నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం..గత 30 ఏళ్లలో 77 శాతం భూమి పొడి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొందని, భూగోళంపై పొడి నేలల సంఖ్య 43 లక్షల చదరపు కిలోమీటర్లు పెరిగింది. ఇది మొత్తం భూభాగంలో 40 శాతం పైమాటే. కర్బన ఉద్గారాల విడుదలను అరికట్టకపోతే పెద్దయెత్తున భూములు పొడిబారిపోతాయంటూ నివేదిక హెచ్చరించింది. ఆసియా, మధ్య ఆసియా, పశ్చిమ అమెరికా, బ్రెజిల్, యూరప్‌లోని ప్రాంతాలకు ఎడారీకరణ ముప్పు పొంచి ఉందంటూ చేసిన హెచ్చరిక కలవరం కలిగించేదే. కర్బన ఉద్గారాల కారణంగా పొడిబారి, ఎడారీకరణకు గురవుతున్న నేలల్లో నివసించే వారి సంఖ్య ఇప్పటికే 230 కోట్లకు చేరుకుంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే 2100 నాటికి బాధిత జనాభా సంఖ్య 500 కోట్లకు చేరుకునే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే దక్షిణ సూడాన్, టాంజానియా దేశాలు పొడిబారిన

నేలల వల్ల తలెత్తే దుష్పరిణామాలకు లోనవుతున్నాయి. కరవుకు గురైన ప్రాంతాలలో వర్షం పడితే అక్కడి నేలలు మళ్లీ సారవంతం కావచ్చు. కానీ పొడి వాతావరణం భూములను కబళిస్తే అవి సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని సదరు సదస్సు హెచ్చరించిన నేపథ్యంలో కర్బన ఉద్గారాల విడుదలకు ప్రపంచ దేశాలు తక్షణమే నడుం బిగించవలసి ఉంది. కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా భూతాపాన్ని 1.5 డిగ్రీల సెల్సియస్ కే పరిమితం చేయాలని ప్రపంచ దేశాలు చాలా ఏళ్ల క్రితమే పారిస్ ఒప్పందం ద్వారా ప్రతినబూనాయి. కానీ ఈ లక్ష్యసాధన దిశగా చేస్తున్న కృషి మాత్రం అంతంతమాత్రంగానే ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, ఈ శతాబ్దాంతానికి భూతాపం 3.1 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరిగే ప్రమాదం గోచరిస్తోంది. కర్బన కాలుష్యం

పెచ్చుమీరడానికి ధనిక దేశాలే కారణం. వీటిలో చైనా, అమెరికా, ఇండియా మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇండియా విషయానికొస్తే, శిలాజ ఇంధనాల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్న కారణంగా 48 శాతం మేరకు కర్బన ఉద్గారాలు వాతావరణంలోకి విడుదలవుతున్నాయి. దీనికి పరిష్కారం సౌర, పవన విద్యుత్ వైపు మొగ్గు చూపడమే. మన దేశం ఈ దిశగా ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తోంది. మరో ఆరేళ్లలో కర్బన ఉద్గారాలను 45 మేరకు తగ్గించుకోవడం, శిలాజేతర ఇంధన వనరుల నుంచి 50 శాతం విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని అందిపుచ్చు కోవడం లక్ష్యంగా నిర్దేశిరచుకుంది. వాతావరణ కాలుష్యం పెచ్చుమీరుతున్న నేపథ్యంలో ప్రభు త్వాలు శాస్త్రవేత్తల సహకారంతో ముందడుగు వేయవలసిన అవసరం ఉంది. పెట్రోల్, డీజిల్

వినియోగాన్ని అరికట్టేందుకు జీవ ఇంధనాలవైపు దృష్టి సారించడం మన ముందున్న ఓ పరిష్కార మార్గం. ఇంధన వినియోగంలో హైడ్రోజన్ వాటా పెంచడం మరో పరిష్కారం. అలాగే గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి, భూగర్భంలో నిక్షిప్తం చేసేందుకు శాస్త్రవేత్తలు పేర్కొంటున్న 'కార్బన్ కాప్చర్, స్టోరేజీ' పరిజ్ఞానాన్ని కూడా ప్రభుత్వాలు పరిశీలించాలి. ఎడారీకరణతో తలెత్తే అనర్థాలను ఐక్యరాజ్య సమితి సదస్సు స్పష్టంగా చెప్పిన నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఇకనైనా కళ్లు తెరవాలి.

## ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం

# అధోగతిపాలు

మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువు చేసిందని విమర్శించారు. గత పదేళ్లలో తాము తెలంగాణ పునర్నిర్మాణంపైనే దృష్టి పెట్టాం తప్ప.. పనికిమాలిన ఆలోచనలు చేయలేదని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడని మండిపడ్డారు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు..సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన మీ కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది. చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది మీరు చేతులు దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం దాకా సంక్షోభంలో కూరుకుపోతోంది. ఎన్నికల టైంలో మీరు ఊరురా తిరిగి ఊదరగొట్టిన గ్యారెంటీలన్నీ గారడీలేనని మీ ఏడాది పాలన చూస్తే అర్థమైపోయింది. మీరు చేసిన డిక్లరేషన్ల పట్ల మీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయింది. మేనిఫెస్టోలో మీరిచ్చిన 420 హామీలు.. కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్ లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయింది. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాదిపాటు పత్తా లేకుండా పోయిన మీకు, మీ పార్టీకి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయింది. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు. సీఎం ఢిల్లీకి పంపే మూటలపై మీకున్న శ్రద్ధ, మీరు ప్రజలకు మీరిచ్చిన మాటపై లేకపోవడం నయవంచన, ద్రోహం కాక మరేంటి. ఏడాది పాలనలో ఏ పేజీ తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చిచెప్పారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకుచిత్రం ఛిద్రమవుతుంటే మీరు ప్రేక్షకపాత్రకే పరిమితమైన వ్యవహారంపై ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. దేశానికే వెన్నుముక అయిన రైతన్నకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గపు పాలన మీది. కాంగ్రెస్ కు అధికారమిస్తే ఏక కాలంలో రైతులందరికీ డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నీటిమూటే అయ్యింది. రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవసరమైతే తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. అది కూడా నాలుగు విడతలుగా ఊరించి ఊరించి ఉసూరుమనిపించడంతో.. ఇప్పటికే దాదాపు 620 మంది రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రిలో చలనం లేదు.. కాంగ్రెస్ సర్కారులో కనీస మానవత్వం లేదు. బీఆర్ఎస్ హయాంలో అప్రతిహతంగా కొనసాగిన పెట్టుబడి సాయానికి కాంగ్రెస్ రాగానే బ్రేకులు వేశారు. బీఆర్ఎస్ సిద్ధం చేసిన రైతుబంధు నిధులను ఒకసారి విడుదల చేశారే తప్ప.. ఏడాదైనా మీరు చెప్పిన రైతుభరోసాను అసలు మొదలే పెట్టలేదు. బీఆర్ఎస్ హయాంలోనే ఎస్టీపీల నిర్మాణం పూర్తయినా కూడా, ఈ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు టార్గెట్ పెట్టడం మూసీలో మీ మూటల వేటకేనని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. కనికరం లేని ముఖ్యమంత్రి ఆదేశాలతో.. కాంగ్రెస్ సర్కారు కూల్చివేతలకు కేరాఫ్ గా మారితే.. ఉద్యమానికి కేంద్రబిందువుగా ఉన్న తెలంగాణ భవన్.. జనతా గ్యారేజీగా మారింది. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. కన్నీళ్లొచ్చినా బాధితులు తలుపుతట్టే ఏకైక గడపగా తెలంగాణ భవన్ నిలిచింది. కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకుని హైడ్రా, మూసీ బాధితుల వరకూ అందరినీ కడుపులో పెట్టుకుని కాపాడే రక్షణ కవచం.. తెలంగాణ భవన్ అనే విషయాన్ని మీరు కూడా గుర్తుపెట్టుకుంటే మంచిది. ఓవైపు కూల్చివేతలే కాదు.. బూటకపు ఎన్ కౌంటర్ల పేరిట కాల్చిచంపుతున్న కాంగ్రెస్ సంస్కృతిని మరోసారి తెలంగాణలో అమలుచేయడం దిగ్భ్రాంతికరం. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్టుగా సాగుతున్న మీ పాలనా తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోంది. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువుచేసింది. ఓవైపు అల్లుడి ఫార్మా కంపెనీ కోసం, మరోవైపు అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కోసం సొంత నియోజకవర్గం కొడంగల్ లో సీఎం బలవంతంగా భూములు లాక్కునే కుట్రను దళిత, గిరిజన ఆడబిడ్డలు ఢిల్లీ వేదికగా ఎండగట్టినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిరాలేదు. ఫార్మా విలేజీ ప్లాన్ బెడిసికొట్టిందనే కక్షతో ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట మీ ప్రభుత్వం మరో కుతంత్రాన్ని తెరపైకి తెచ్చి పచ్చని భూముల్లో చిచ్చుపెట్టే పన్నాగాలను ప్రజలు మరోసారి తిప్పికొట్టడం ఖాయం. అతి తక్కువ కాలంలో అత్యధిక ప్రజాధనాన్ని లూటీచేసిన సర్కారుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఓ చీకటి చరిత్రను లిఖించింది. సీఎం బావమరిదికి కట్టబెట్టిన అమృత్ టెండర్ నుంచి మొదలుకుంటే.. 1100 కోట్ల పౌరసరఫరాల స్కామ్, మంత్రి పొంగులేటి కుమారిడికి అప్పజెప్పిన కొడంగల్ లిఫ్ట్ పనుల దాకా.. అడుగడుగునా వేల కోట్ల అవినీతే తాండవిచ్చింది. ఇక మూసీ బ్యూటిఫికేషన్ పేరిట ఏకంగా లక్షన్నర కోట్లకు ముఖ్యమంత్రి రేవంత్ వేసిన స్కెచ్ ను చూసి యావత్ సమాజం నివ్వెరపోయింది. గోదావరి జలాలను మూసీకి తరలించే అంచనాలను 1100 కోట్ల నుంచి 5500 కోట్లకు అమాంతం పెంచేయడం మీ దోపిడీకి పరాకాష్ట. ఈ స్కాములే తాచుపాములై మీ కాంగ్రెస్ ను వెంటాడటం ఖాయమని ఘంటాపథంగా చెబుతున్నాను. ఇక ఎప్పుడు చూసినా రాజ్యాంగ విలువలు వల్లెవేసే మీకు, ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధనను ఉల్లంఘించి తన బావమరిదికి లబ్ది చేకూర్చిన సీఎంను తప్పించే దమ్ముందా అని తెలంగాణ సమాజం పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నా. ఓవైపు సీఎంతో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న మీకు రాజ్యాంగాన్ని తాకే నైతిక హక్కు కూడా లేదని స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. కాంగ్రెస్ కు అధికారమిస్తే తెలంగాణకు అంధకారమేనని చేతల ద్వారా నిరూపించిన మీ పార్టీని చరిత్రే కాదు.. భవిష్యత్తు కూడా క్షమించదు. ఉద్యమంలో కోట్లాది మందిలో స్ఫూర్తినింపిన తెలంగాణ తల్లి దివ్య, భవ్య స్వరూపాన్ని అవమానించి, ప్రజలపై కాంగ్రెస్ తల్లిని బలవంతంగా రుద్దే ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి చేస్తున్నాడు. ఒకప్పుడు బలిదేవత అని సోనియాగాంధీని తిట్టిపోసి, ఇప్పుడు చిల్లర పన్నాగాలకు తెరలేపాడు. తలరాతలు మారుస్తానని గద్దెనెక్కి తెలంగాణ తల్లిని, తెలంగాణ అస్థిత్వ ఆనవాళ్లను మార్చే కుటిల యత్నాలకు పాల్పడుతున్నాడు. ఈ నీచమైన, భావదారిద్ర్య చర్యలు భవిష్యత్తులో మీ పార్టీ మెడకే చుట్టుకోవడం ఖాయమని స్పష్టమైన హెచ్చరిక చేస్తున్నాను. గత పదేళ్లు మేము తెలంగాణ పునర్నిర్మాణంపై దృష్టిపెట్టాం తప్ప.. పనికి మాలిన ఆలోచనలు చేయలేదు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడు. అందులో భాగంగానే కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్ ని అధికార చిహ్నం నుంచి తొలగించాడు. తాజాగా తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ తల్లిని తెలంగాణ ప్రజలపై బలవంతంగా రుద్దే కుట్ర చేశాడు. . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం-అమరవీరుల స్తూపం మధ్య తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో తెలంగాణ సమాజం యావత్తు వ్యతిరేకించినా, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని బలవంతంగా ప్రతిష్టింపజేశాడు. ఆత్మగౌరవం, స్వయంపాలన నినాదాలతో సాధించుకున్న తెలంగాణలో ఈ విష సంస్కృతిని తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోండి. మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ అంటే గౌరవం ఉన్నప్పటికీ కేవలం రేవంత్ రెడ్డి చేసిన ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రతి స్పందనగా అసలైన తెలంగాణ చరిత్రను, సంస్కృతిని, ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపైన, తెలంగాణ సమాజంపైన ఉన్నది. ప్రజల ఆశీస్సులతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ మరియు ఇతర కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ప్రతి సంస్థ పేరును మార్చడంతో పాటు తెలంగాణ సచివాలయం ముందు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మీ పార్టీ కార్యాలయమైన గాంధీభవన్ కు సకల మర్యాదలతో సాగనంపుతామని నాలుగు కోట్ల ప్రజల సాక్షిగా స్పష్టంచేస్తున్నాను. మీ కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ ను మీ ముఖ్యమంత్రి ఇకనైనా మానుకుంటే మీకే మంచిది. చేతనైతే హామీలు అమలుచేయండి, లేదంటే తెలంగాణ ప్రజల ముందు లెంపలేసుకుని క్షమాపణలు కోరండి. అంతేకానీ, మేము పదేళ్లలో పెంచిన రాష్ట్ర సంపదను దోచుకుని, ఘనమైన తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను చెరిపేస్తామంటే సహించేది లేదు. మళ్లీ తెలంగాణను దశాబ్దాల సంక్షోభంలోకి నెట్టివేసి చేతులు దులుపుకుంటామంటే మాత్రం చూస్తూ ఊరుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు.

## కాజీపేట స్టేషన్‌ను అభివృద్ధి చేస్తాం

మొదటిపేజీ తరువాయి

గతంలో తెలంగాణ, ఆంధ్రకు కలిపి కేవలం 866 కోట్లు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. కేవలం నిధుల కోసమే విభజన సృష్టించడం సరికాదు అని మంత్రి తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను డివిజన్‌గా డెవలప్ చేస్తున్నారా అని వరంగల్ ఎంపీ కడియం కావ్య ప్రశ్న వేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే రీడెవలప్మెంట్ ప్రాజెక్టును మోదీ సర్కారు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. దేశవ్యాప్తంగా 1300 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, చెన్నైలోని ఎగ్మోర్ రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ స్కీమ్ కింద డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు.

## కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం పూర్తి

మొదటిపేజీ తరువాయి

2026 జూన్ నాటిక భోగాపురం విమానాశ్రయం పూర్తవుతుందని పేర్కొన్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో బుధవారం జరిగిన ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి వెనుక ఏపీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఉందన్నారు రామ్మోహన్ నాయుడు. దాదాపు రెండు దశాబ్దాల కిందట 5 వేల ఎకరాల భూసేకరణ అంటే మామూలు విషయం కాదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులపై ఫోకస్ చేస్తోందన్నారు. అయితే ఇందుకు చంద్రబాబు ప్లానింగే కారణం అన్నారు. ఇంకా చెప్పాలంటే దేశంలోని ఐటీ విప్లవం వెనక టీడీపీ అధినేత చంద్రబాబు కృషి ఉందన్నారు. ఐటీ ద్వారా దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు నమ్ముతారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. 'దేశంలో విమానాశ్రయాల నిర్వహణలో బెస్ట్ టెక్నాలజీ వాడుతున్నాం. తాజాగా ఏఐ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించాను. దేశ వ్యాప్తంగా 24 విమానాశ్రయాల్లో డిజియాత్ర టెక్నాలజీ వినియోగిస్తున్నాం. ఎయిర్‌పోర్టులు అంటే కేవలం రవాణా సౌకర్యం కాదు. అది ఎందరికో ఉపాధి సైతం కల్పిస్తున్నాయి. ఎయిర్‌పోర్టులో డేటా అనలటిక్స్ వినియోగించి మరింత మెరుగ్గా సేవలు అందిస్తాం. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో విమానయాన మంత్రిత్వ శాఖ వేగంగా అభివృద్ధి చెందుతోంది. మన అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థలో మార్పులు, టెక్నాలజీ వినియోగం కారణంగా ప్రపంచ దేశాలు భారత్ వెట్కపు చూస్తున్నాయి. తెలంగాణలో వరంగల్ విమానాశ్రయంతో పాటు, ఏపీలోని భోగాపురం ఎయిర్‌పోర్టులను త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నాం. 2026 జూన్ కల్లా భోగాపురం విమానాశ్రయం పూర్తి చేస్తాం. విమానాశ్రయంలో ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభించడం ఒక మైలు రాయి' అని అన్నారు. విమానాశ్రయాల సౌత్ అండ్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ ఎస్‌జీకే కిషోర్ ఈ ఫీచర్ గురించి మాట్లాడుతూ.. మా కొత్త %ూ×%-ఎనేబుల్డ్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్, ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ పనులను ఆధునీకరించడంలో, ప్రయాణీకులకు మెరుగైన సేవల్ని అందిస్తుంది. రియల్ టైమ్ డేటా విశ్లేషణ, ప్యాసింజర్స్ వెయిటింగ్ టైమ్ తగ్గించనున్నాం. మెరుగైన భద్రతా సేవలు లభిస్తాయి. భారత్‌లో 73 శాతం ఈ-కామర్స్, టెక్ స్టార్టప్‌లు %ూ×%, వెబ్ 3.0 అప్లికేషన్‌ల ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నారని నివేదిక వచ్చిందని తెలిపారు.

## 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు ఈ కల త్వరలోనే నెరవేరబోతున్నది. ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి. భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలువనున్నది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత్ స్పేస్ స్టేషన్ కోసం ప్రణాళికలు రూపొందించింది. 52 టన్నుల బీఏఎస్ తొలుత ముగ్గురు వ్యోమగాములు వెళ్లొచ్చు. భవిష్యత్‌లో దాని సామర్థ్యాన్ని ఆరుకి పెంచే యోచనలో ఉన్నది. బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో జరిగిన కన్నడ సాంకేతిక సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బీఏఎస్ అనేది లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు, అంతరిక్ష పరిశోధనలను మెరుగుపరిచేందుకు భారత్ అభివృద్ధి చేస్తున్న మాడ్యులర్ స్పేస్ స్టేషన్. తొలి మాడ్యుల్ 2028లో ఎల్‌వీఎం3 వాహకనౌక ద్వారా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్పేస్‌స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. స్పేస్‌స్టేషన్ మాడ్యుల్స్‌ని పలు దశల్లో నింగిలోకి పంపి.. ఆ తర్వాత అంతరిక్షంలోనే వాటిని అనుసంధానిస్తారు. 2035 నాటికి స్పేస్‌స్టేషన్ పూర్తవుతుంది. ప్రస్తుతం విశ్వంలో ఒకే స్పేస్‌స్టేషన్ ఉన్నది. దీన్ని నానా అనేక దేశాల సహకారంతో నిర్మించింది. ప్రస్తుతం చైనా సైతం సొంతంగా ఇంటర్‌నేషనల్ స్పేస్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నది. భారత్ సైతం బీఎస్ఏని నిర్మిస్తే మూడోదేశంగా నిలువనున్నది. ఈ స్టేషన్‌కు భారత అంతరిక్ష కేంద్రంగా నామకరణం చేశారు. ఇది భవిష్యత్తులో అంతరిక్ష యాత్రల కోసం మైక్రోగ్రావిటీ, మానవ ఆరోగ్యం, లైఫ్ సస్టెయినింగ్ టెక్నాలజీస్‌పై అధ్యయనానికి అనుమతి ఇస్తుంది. అమెరికా, చైనా దేశాలు ఇప్పటికే తమ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపుతున్నాయి. తాజాగా ఆ జాబితాలో భారత్ పేరు సైతం చేరనున్నది. ఈ ప్రాజెక్ట్ లక్ష్యం యువ శాస్త్రవేత్తలను ప్రేరేపించడంతో పాటు అంతరిక్షరంగంలో కొత్త వ్యాపార అవకాశాలను సృష్టించడం. చంద్రయాన్-1తో చంద్రుడిపై తొలిసారిగా నీటిజాడలను గుర్తించింది. ఆ తర్వాత చంద్రయాన్-3తో దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా ఇస్రో నిలిచింది. భారత్ స్పేస్ స్టేషన్ సైతం గర్వకారణంగా నిలువనున్నది. అదే సమయంలో అంతరిక్ష పరిశోధనల్లో భారత దేశ స్థానాన్ని సుస్థిరం చేయనున్నది..

# శాసనసభ వ్యవహారాలపై సభ్యులకు పూర్తి అవగాహన ఉండాలి

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 తెలుగు వెలుగు :**

తెలంగాణ రాష్ట్ర శాసనపరిషత్తు శాసనసభ సభ్యులకు జూబ్లిహిల్స్ ఎం సి హెచ్ ఆర్ డి లో ఏర్పాటు చేసిన రెండు రోజుల శాసనసభ కార్య విధానం కార్యక్రమ నిర్వాహణ నియమావళిపై సభ్యులకు అవగాహన సదస్సును ప్రారంభించి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్,శాసనమండలి వ్యవహారాలు శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. పాల్గొన్నమంత్రులు,శాసనమండలి సభ్యులు,శాసనసభ సభ్యులు,లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, ఎం సి హెచ్ ఆర్ డి స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశాంక్ గోయల్,అధికారులు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో చట్టసభలది క్రియాశీల పాత్ర, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాలను రూపొందించాల్సిన బాధ్యత శాసన సభ్యులపై ఉంటుంది. చట్టాల రూపకల్పనతో పాటుగా అనంతరం వాటి అమలు తీరు, ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయని కూడా చర్చించాల్సిన అవసరం ఉంటుంది. శాసన సభ్యులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలి. శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా గమనిస్తుంటారు, చర్చించుకుంటారు. సమావేశాలు ప్రత్యక్ష ప్రసారం జరుగుతుండడంతో సభ్యులు ఏమి మాట్లాడుతున్నారో ప్రజలకు




సులభంగా తెలిసిపోతుంది.గతంలో శాసనసభ సమావేశాల సమయంలో సినిమాలు రిలీజ్ వాయిదా వేసుకున్న చరిత్ర ఉన్నది.శాసనసభ వ్యవహారాలపై సభ్యులకు పూర్తి అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే సభ్యులు సభలో అర్ధవంతంగా మాట్లాడుతారు.నూతన సభ్యులతో పాటుగా సభ్యులందరికి ఈ ఓరియంటేషన్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది. గతంలో సీనియర్ సభ్యులు శాసనసభలోమాట్లాడుతున్నప్పుడు నూతన సభ్యులకు ఇన్స్పిరేషన్ గాఉండేది. రోశయ్య, రజీబ్ అలీ, బోడేపూడి వెంకటేశ్వరరావు, చెన్నమనేని విద్యాసాగర్ రావు, ఓంకార్, వైయస్ రాజశేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, నర్రా రాఘవ రెడ్డి వంటి వారు గొప్ప వక్తలుగా పేరు తెచ్చుకున్నారు. సభలో మాట్లాడడానికి సమాచారం, వాగ్ధాటితో పాటుగా సభా వ్యవహారాలు, నిబంధనలపై అవగాహన ఉండాలి. ముఖ్యంగా జీరో అవర్, కొశ్చన్ అవర్, రిజల్యూషన్స్, అడ్జర్న్ మెంట్ మెన్షన్స్, పాసింగ్ ఆఫ్ బిల్స్, పాసింగ్ ఆఫ్ బడ్జెట్, సభ్యుల, మర్యాదలు, ప్రోటోకాల్, వ్యవహారాలు వంటి ముఖ్యమైన కార్యకలాపాలపై సభ్యులకు పూర్తి స్థాయి అవగాహన ఉండాలి.ఢిల్లీకి చెందిన పి ఆర్ ఎస్ ఇన్సిట్యూట్ కు దేశంలోని లేజిస్లేచర్ వ్యవస్థలు, వ్యవహారాలపై పూర్తి స్థాయి పట్టు ఉన్నది. సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్స్ ఉన్నారు. ఈ సంస్థ వారు దేశంలోని వివిధ రాష్ట్రాలలోని శాసనసభ్యులకు ఓరియెంటెడ్ ప్రోగ్రాంలు నిర్వహించారు.రెండు రోజుల అవగాహన సదస్సు మీ అందరికి బాగా ఉపయోగపడుతుంది కాబట్టి సభ్యులందరు తప్పనిసరిగా పాల్గొని సభ వ్యవహారాలపై అవగాహన తెచ్చుకోవాలని నా మనవి.గతంలో మాదిరిగా మొక్కుబడిగా ఒకటి రెండు రోజులు కాకుండా ప్రభుత్వం కోరిన విధంగా ఎక్కువ రోజులు సభా సమావేశాలు నిర్వహిస్తాం.ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లాగా ఉత్తమ లేజిస్లేటర్ అవార్డు ఇచ్చే అవకాశాన్ని కూడా పరిశీలిస్తాం.ఏర్పాట్లు చేసిన లేజిస్లేచర్ సెక్రెటరి నరసింహా చార్యులు కి అభినందనలు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలి.......

### గిరిజన సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు సూర్యం చౌహాన్

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజైన ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని బంజారా నాయకులు బుధవారం డిమాండ్ చేశారు. శివ్వంపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గిరిజన సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు మూడ్ సూర్యం చౌహాన్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, జయంతి రోజును సెలవుదినంగా ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బంజారాలు ఎన్నో ఏండ్లుగా కోరుతున్నప్పటికి ఇప్పటికి కూడ ప్రభుత్వాలు గిరిజనుల డిమాండ్ లను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి సమీపంలో గతంలో బంజారా గురువు హతిరామ్ బావాజీ మఠం ఉండేదని, అందుకు సంబందించిన ఆస్తులు, భూములు ఉండేవని, వెంకటేశ్వర స్వామితో పాచికలు ఆడి, వెంకన్న మనసును దోచుకున్న హతిరామ్ బావాజీ వెంకటేశ్వర స్వామికి మొట్టమొదటి పూజలు చేసిన చరిత్రను కొందరు కావాలనే తొక్కిపెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హతిరామ్ బావాజీ ఆస్తులను పరిరక్షించి హతిరామ్ బావాజీ చరిత్రను సమాజానికి తెలియజేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీలో లక్కీషా బంజారా గురువుకు గతంలో ఢిల్లీ పరిసర ప్రాంతంలో వేల ఎకరాల భూములు,



ఆస్తులు ఉండేవని, ఆయన మరణానతరం భూములు అక్రమంగా కబ్జాకు గురయ్యాయని, ప్రస్తుత నూతన పార్లమెంట్ భవనం లక్కీషా భూములలోనే ప్రభుత్వం నిర్మించిందని, లక్కీషా బంజారా విగ్రహాన్ని పార్లమెంట్ లో ప్రతిష్టించాలని ఆయన డిమాండ్ చేశారు. బంజారాలు మాట్లాడే గోర్ భోలి బాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్డ్ లో చేర్చి అధికారికంగా ప్రకటించాలని, తపస్వి రాంరావ్ మహారాజ్ కు ప్రభుత్వం భారతరత్న అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు సూర్యం చౌహాన్, బంజారా నాయకులు రవి నాయక్, గేమ్ సింగ్, గన్య, పూల్ సింగ్, నాజం నాయక్, బబ్బర్ సింగ్, గోపాల్, శంకర్, రవి, మోహన్, మాన్య, రవి, జైసింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నాగల్ గిద్ద పోలీసు అవుట్ పోస్ట్ ను సందర్శించిన

### నారాయణఖేడ్ సబ్-డివిజన్ పోలీసు అధికారులతో రివ్వ్యు మీటింగ్.

### శిక్షణలో భాగంగా నారాయణఖేడ్ సబ్-డివిజన్ కు వచ్చిన ట్రైనీ ఎస్ఐలకు తగు సలహాలు, సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

నాడు నాగల్ గిద్ద పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి పోలీసు అవుట్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. గారు సందర్శించి, అక్కడ విధులలో ఉన్నటువంటి సిబ్బందికి ఉండవలసిన కనీస వసతులను చెక్ చేయడం జరిగింది. అదేవిధంగా నాగల్ గిద్ద పోలీసు స్టేషన్ నందు సిబ్బంది నివాసం ఉండటానికి ఏర్పాటు చేసిన బ్యారక్స్ ను ఆయన తనిఖీ చేశారు. సిబ్బందికి కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత యస్.హెచ్.ఒ లదే అన్నారు. సిబ్బంది ఎవ్వరూ కూడా దూర ప్రాంతాల నుండి ప్రయాణాలు చేయకూడదని, తమకు కేటాయించిన పోస్టింగ్ హెడ్ క్వార్టర్ నందు 24ౖ7 అందుబాటులో ఉండాలని సూచించారు. అవుట్ పోస్ట్ నందు విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, వచ్చి, పోయో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. ప్రభుత్వ నిషేదిత గంజాయి, గుట్కా, సిగరెట్లు మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి వీలులేదని అన్నారు.అనంతరం నారాయణ్ ఖేడ్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదిన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ నందు సబ్-డివిజన్ నుండి వీలైనన్ని ఎక్కువ కేసులను రాజీ కుదిరచేలా చూడాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు. అనంతరం శిక్షణలో భాగంగా నారాయణఖేడ్ సబ్-డివిజన్ కు వచ్చిన ట్రైనీ ఎస్ఐలతో మాట్లాడుతూ.. బేసిక్ ట్రైనింగ్ లో ప్రతి విషయాన్ని ప్రాక్టికలగా దగ్గరి నుండి చూసి నేర్చుకోవడానికి వీలుంటుందని, ఏ కేసులో ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, సీనియర్ అధికారుల నుండి ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవచ్చు అన్నారు. ప్రతి ఇంక్వెస్ట్, 100 డయల్ కాల్స్ కు ప్రత్యేకంగా వెళ్లాలని ట్రైనీ ఎస్ఐ లకు సూచనలు చేశారు. ఎలాంటి





సందేహాలున్న అనుభవజనులైన సీనియర్ అధికారులను అడిగి తెలుసుకోవాలని, అధికారుల సలహాలు చూచనాలు పాటిస్తూ శిక్షణను సమర్ధవంతంగా పూర్తి చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎవరైన మాదక ద్రవ్యాలు తీసుకుంటునా, గంజాయి సాగు చేసినా, అక్రమ రవాణా చేసినట్లు గుర్తించినయడల %వా-చీూదీ% (సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ అనాల్సిస్ బ్రాంచ్) నెంబర్ 8712656777 కు కాల్ చేసి గాని వాట్స్ ఆప్ ద్వారా గాని సమాచారం అందించవలసిందిగా సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సబ్-డివిజన్ ఎస్.ఐ.లు ట్రైనీ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ డి ఆర్ ఎస్ - టి ఆర్ ఆర్ ఎస్ అధ్వర్యంలో ఈనెల 29న రాష్ట్ర మూడవ మహాసభలు - నడిమింటి శ్రీనివాస్

రాష్ట్ర వ్యాప్తంగా రజక కులస్తులు భారీగా తరలిరావాలని పిలుపు ? గోపి రజక

రజక కులస్తుల ఐక్యతను చాటాలి? ఏదునూరి నరేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 11**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక కులస్తులు జనగామ పట్టణంలో జరిగే రాష్ట్ర మూడవ మహాసభలకు భారీ ఎత్తున తరలిరావాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు.జనగామ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ , జిల్లా యూత్ అధ్యక్షులు ఓరుగంటి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా నాయకుల సమావేశానికి నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు ఏదునూరి గట్టేశం, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్,ఏదునూరి వీరన్న, మిన్నలపురం జలంధర్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర కళామండళి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్ రాష్ట్ర కార్యదర్శి మామిడాల కిష్టయ్య ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర మూడవ మహాసభలు ఈనెల 29న ఏర్పాటు చేయడమైనది కావున నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ నాయకులు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రజక కులస్తులు హాజరుకావాలని కోరారు.జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ మాట్లాడుతూ జనగామ పట్టణంలో రాష్ట్ర మూడవ మహాసభలు జరుగుతున్నందున జిల్లా రజక కులస్తులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఉల్లెంగుల రాములు,రాపర్తి యాకన్న, జిల్లా ఉపాధ్యక్షురాలు ఏదునూరి పద్మ, ఉపాధ్యక్షులు మేడిపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా మీడియా సెక్రటరీ ఉల్లెంగల సాయి , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి శేఖర్, జిల్లా ముఖ్య సలహాదారులు మంతెన కిష్టయ్య,ఏదునూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# టిటిడి బోర్డు మెంబర్ నర్సిరెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 11 )**

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు (టీటీడీబోర్డు మెంబర్ )నన్నూరి నర్సిరెడ్డి ని హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ హైదరాబాద్ లో కలిశారు. బుధవారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.అనంతరం టేకుల శ్రావణ్ మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా అందరితో కలిసి మెలిసి ఉండే మంచి మనసున్న వ్యక్తి నర్సిరెడ్డి అన్నను చాలా రోజుల తర్వాత కలవడం ఆనందంగా ఉందని తిరుమల శ్రీవారి ఆశీస్సులతో వారు చేపట్టిన పదవికి పూర్తి న్యాయం చేయాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి చంద్రశేఖర్, అల్లెపు విజయ్, ఆకునూరి అజిత్,కమటం సందీప్ తదితరులు ఉన్నారు



# గ్రూప్-2 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 11**

ఈ నెల 15,16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.గ్రూప్-2 పరీక్షకు విధులు కేటాయించిన అధికారులకు బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.ఆలస్యంగా వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని అధికారులను ఆదేశించారు.విధులు కేటాయించబడిన అధికారులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాట్లు పరిశీలించాలని అన్నారు.ఏమైనా సమస్యలుంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.పరీక్ష నిర్వహించే తేదీల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు తగు చర్య తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు..అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ విధులు కేటాయించబడిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అభ్యర్థుల గుర్తింపు కార్డులను సరి చూసి పరీక్షకు అనుమతించాలన్నారు. సెంటర్లలో గదుల వివరాలను తెలియజేసే సూచికలను ఏర్పాటు చేయాలని, అన్ని కేంద్రాల్లో వెలుతురు ఉండేలా చూడాలని ఆదేశించారు. విధులు కేటాయించిన సిబ్బంది తమకు కేటాయించిన పని పూర్తవగానే వెంటనే పరీక్ష కేంద్రం నుండి వెళ్లిపోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మానిటరింగ్ అధికారి పవన్ కుమార్, గ్రూప్ 2 పరీక్ష ప్రాంతీయ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, వరలక్ష్మి పాల్గొన్నారు.



తెలుగు-వెలుగు

12 గురువారం డిసెంబర్ 2024

# విశ్వగురు మహాత్మ బసవేశ్వరుని పై అనుచిత వాక్యాలు సరి కావు

## కర్ణాటక ఎమ్మెల్యేను బర్త్ ఆఫ్ చేయాలి

## కార్యనిర్వాహక అధ్యక్షులు అన్నిశెట్టి జయప్రకాష్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**



విశ్వగురు మహాత్మా బసవేశ్వరునిపై అనుచిత వాక్యాలు చేసిన కర్ణాటక బీజాపూర్ ఎమ్మెల్యే బసవన్న గౌడ ను తక్షణమే బర్త్ రఫ్ చేయాలని సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం కార్యనిర్వహక అధ్యక్షులు అన్నిశెట్టి జయప్రకాష్ కోరారు, ఒక సందర్భంలో బసవన్న గౌడ్ మాట్లాడుతూ బసవేశ్వరుడు నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని అపోహలు సృష్టించాడు, ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏమైనా చర్య అని వారిని వెంటనే భర్త చేయాలని లేకుంటే ఆయన పేరులో ఉన్న బసవన్న గౌడ పేరు ను మార్చుకోవాలని డిమాండ్ చేశారు,12వ శతాబ్దంలోని విశ్వ గురువు మహాత్మ బసవేశ్వరుడు సమ సమాజ స్థాపనకై కృషి చేసినటువంటి వ్యక్తి, కాయకమై కైలాసం,స్త్రీ సమాన హక్కు, కుల మతాలకు అతీతంగా అందరిని కలుపుకుని పోయారు, అలాంటి మహోన్నతమైనటువంటి వ్యక్తిని బీజాపూర్ శాసనసభ్యులు విమర్శించడం సరికాదని వారిని వెంటనే బర్త్ రఫ్ చేయాలని కోరారు, తెలంగాణ వీరశైవ లింగాయతులు అందరూ దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు,

# సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలువుదినం ప్రకటించాలని పోస్ట్ కార్డు ఉద్యమం

## పోస్ట్ కార్డ్ నీ ఆవిష్కరిస్తున్న పూల్ సింగ్ నాయక్

## రాజు నాయక్ రమేష్ నాయిక్

**తెలుగు వెలుగు ప్రతినిధి పాపన్నపేట మండల్ డిసెంబర్ 11**

మెదక్ జిల్లా పాపన్నపేట్ మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో రాజు నాయక్ పూల్ సింగ్ నాయక్ రమేష్ నాయక్ మాట్లాడుతూ బంజారా సేవాలాల్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్ గారి ఆదేశాలతో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలూవు దినం ప్రకటించాలని పోస్ట్ కార్డ్ ఉద్యమం నిర్వహించాలని నిర్ణయించుకోవడం జరిగింది అందులో భాగంగా పాపన్నపేట్ మండల కేంద్రంలో పోస్ట్ కార్డుని ఆవిష్కరించి మాట్లాడుతూ స్వతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు గడుస్తున్న బంజారాల యొక్క ఓటుతో ఎన్నో ప్రభుత్వాలు గద్దెనెక్కిన మా యొక్క గురువు సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినం ప్రకటించలేదు కావున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సేవలాల్ మహారాజ్ యొక్క జయంతిని సెలవు దినం ప్రకటించాలని పోస్ట్ ద్వారా పంపడం జరుగుతుంది యావత్ భారత దేశంలో బంజారాలో 15 కోట్ల మంది కలరు వారు ఆరాధించే దైవం సేవలాల్ మహారాజ్ ఆ దైవాన్ని ఫిబ్రవరి 15న సెలవు దినం ప్రకటించినట్లయితే యావత్ భారతదేశం లో ఉన్న బంజారా లు తమతమ మందిరాల వద్ద పండుగలు నిర్వహించుకొని భక్తిశ్రద్ధలతో ఉండగలుగుతారు కావున ఈ దేశ స్వతంత్రం కోసం దేశ హితం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అలాంటి గొప్ప వ్యక్తి యొక్క పుట్టినరోజున సెలవు దినం ప్రకటించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం ఈ పవిత్ర కార్యంలో ప్రతి తండా నాయక్ కారో భారీ పూజారి ప్రజాప్రతినిధులు బంజారా సేవాలాల్ సంఘ నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయగలరని మనవి చేయుచున్నాము ఇట్టి కార్యక్రమంలో శ్రీను నాయక్ సూర్య నాయక్ సక్రా నాయక్ రమేష్ నాయక్ సురేష్ నాయక్ లోక్యా నాయక్ అంబ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర స్థాయి గణిత టాలెంట్ పోటీకి ఎంపికైన

## చన్గోముల్ హైస్కూల్ విద్యార్థులు సారాబేగం వి అక్షర

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 తెలుగు వెలుగు:**

వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్టులో జడ్పీహెచ్ఎస్ చన్గోముల్ విద్యార్థులు సారా బేగం ద్వితీయ స్థానం, వి . అక్షర తృతీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్టుకు ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయులు హన్మంత్ రెడ్డి, సహోపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ,అలాగే తమ పాఠశాల విద్యార్థులు ఇద్దరూ రాష్ట్ర స్థాయికి ఎంపికవడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందన్నారు..అలాగే గణిత ఉపాధ్యాయులు బి.హరికృష్ణ ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికవడం చాలా ఆనందంగా ఉందని, రాష్ట్ర స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ లో కూడా ప్రతిభ చూపి బహుమతులు సాధించేలా విద్యార్థులకు తన సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్,ప్రశాంత్,షరీఫ్, కృష్ణయ్య, రాజు, కిషోర్,వెంకట్,లక్ష్మయ్య,మునావర్, శ్రీలత, మౌనిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# నిర్వహించిన మీడియా సమావేశంలో

## మాజీ మంత్రి హరీశ్ రావు కామెంట్స్..

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

వంద ఎలుకలు తిన్న రాబందు తీర్థయాత్రలకు పోయినట్లు, దయ్యాలు వేదాలు వల్లించినట్లు రేవంత్ రెడ్డి వైఖరి ఉంది.ఒక్కనాడు జై తెలంగాణ అనలేదు, అమరవీరులకు పువ్వు పెట్టింది లేదు.ఉద్యమంలో ఏనాడూ పాల్గొన్న వ్యక్తి కాదు. డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన కేసీఆర్ గారి ఆమరణ దీక్ష ఫలితం ఎవరో దయ వల్ల తెలంగాణ వచ్చింది అనడం ఉద్యమ కారులను, తెలంగాణ వారిని అవమానించడమే తెలంగాణకు అడుగడుగునా అడ్డు పడ్డది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ ది ద్రోహాల చరిత్ర ఆనాడు ఆంధ్ర లాబియింగ్ కు తలొగ్గి ఉన్న తెలంగాణను ఆంధ్రలో కలిపిందే కాంగ్రెస్ ఫజల్ అలీ కమిషన్ సఫిర్సులను తుంగలో తొక్కింది నెహ్రూ. 1969 ఉద్యమాన్ని ఇనుప కాళ్లతో తొక్కింది ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పొట్టన బెట్టుకున్న అమరులకు నిదర్శనం అసెంబ్లీ ముందు అమరవీరుల స్తూపం 369 మందిని కాల్చి చంపింది కాంగ్రెస్ పార్టీ, అమాయకులను బలి తీసుకున్నది తెలంగాణ ప్రజా సమితిని కాంగ్రెస్ లో కలుపుకొని ప్రజల ఆకాంక్షను కాలరాసారు. 2001లో కేసీఆర్ గారు పార్టీ పెట్టకుంటే, పోరాటం చేయకుంటే అసలు తెలంగాణ మాటే లేదు అసెంబ్లీలో తెలంగాణ పదం నిషేధించారు నాటి పాలకులు తెలంగాణ బదులు వెనుకబడ్డ ప్రాంతం అనాలని హుకుం జారీ చేసారు. 66 ఏండ్ల టీడీపీ, కాంగ్రెస్ పాలనలో జై తెలంగాణ అంటే పాపం. అలాంటి సమయంలో కేసీఆర్ పార్టీ పెట్టారు, ఉద్యమాన్ని ముందుండి నిడిపించారు. 2004లో హామి ఇస్తే కేంద్ర క్యాబినెట్ లో చేరారు. తెలంగాణ ఇవ్వక పోగా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకునే ప్రయత్నం చేసారు. ఉద్యమాన్ని కాలరాసే ప్రయత్నం చేసారు. కేంద్రంలో మంత్రిగా ఉండి ఆర్ఎస్ఎస్ ఆఫీస్ నుంచి ఆర్ఎస్ యూ ఆఫీసు దాకా తిరిగిండు దేశంలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి మెప్పించి ప్రణబ్ ముఖర్జీ గారికి లేఖ ఇచ్చింది కేసీఆర్ ఇది చరిత్రలో ఉన్న వాస్తవం. ఆ సమయంలో ఇక్కడ వైయస్ గారు తెలంగాణ ఇవ్వడానికి సిగరెట్టా, బీడా అన్నరు. హైదరాబాద్ పోవాలంటే పాస్ పోర్టు వీసా కావాలె అన్నరు. అయినా కేసీఆర్ గారు తెలంగాణ కోసం నిరంతరం శ్రమించారు. అయినా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఇవ్వలేదు. చివరకు కేసీఆర్ గారు కేంద్ర మంత్రి పదవికి, ఎంపీ పదవికి రాజీనామ చేసి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ విద్యార్థుల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చి ఉంటే అంతమంది చనిపోయేవారా అయితే నా శవ యాత్ర, లేదంటే జైత్ర యాత్ర అని, తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అని కేసీఆర్ ఉద్యమానికి కూర్చొంటే ఖమ్మం తరలించారు. ఖమ్మం జైల్లో పెట్టి ఉద్యమాన్ని అణిచివేసే కుట్ర చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా డిసెంబర్ 9 ప్రకటన కేసీఆర్ గారి పోరాట ఫలితం కాదా? చిదంబరం గారు జయశంకర్ గారికి ఫోన్ చేసారు. జయశంకర్ గారు, కేసీఆర్ గారు రాసి ఇచ్చిందే చిదంబరం చదివారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అయిందని ప్రకటించారు. నవంబర్ 29 లేకుంటే, డిసెంబర్ 9 లేదు, ఇవి లేకుంటే జూన్ 2 తెలంగాణ ఏర్పాటు లేదు కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయలేదని ఆవేదనతో ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. చంద్రబాబును ఎవరు నిలదీస్తున్నరు అని రైఫిల్ పట్టుకొని ఉద్యమ కారుల మీదికి వెళ్లింది ఈ రైఫిల్ రెడ్డి 2004లో తెలంగాణ ఇచ్చి ఉంటే ఒక్క బిడ్డ ప్రాణం పోయి ఉండేది కాదు. 15 ఏండ్ల క్రింద చిదంబరం ప్రకటన వచ్చిందంటే అది కేసీఆర్ దీక్షాఫలం కేసీఆర్, స్వహస్తాలతో రాసిన ప్రకటన అది సోనియా గాంధీ దయతలచి ఇచ్చిందని అంటున్నారు దయతలచి కాదు, పోరాటం చేస్తే తప్పని పరిస్థితిలో తెలంగాణ ఇచ్చింది. నెహ్రూ, గాంధీ గారు పోరాటం చేయలేదు, బ్రిటీష్ వాళ్లే దయతలచి దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చినట్లు ఉంది. రాజీనామాలకు వెన్ను చూపి పారిపోయిన చరిత్ర రేవంత్ రెడ్డిది వంట వార్పులో, రైలు రోకోలో, మిలియన్ మార్చులో, సకల జనుల సమ్మెలో, సాగర హారంలో రేవంత్ రెడ్డి లేడు. ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది ఉద్యమం గురించి నీ ద్రోహ చరిత్ర, రెండు కళ్ల సిద్ధాంతం సేవలో ఉన్నవు. తెలంగాణ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. మా మీద 350 కేసులు ఉండే ఆరోజు. అరెస్టు అయి జైళ్లలో ఉన్నాం. రేవంత్ రెడ్డి మీద ఒక్క కేసు అయినా ఉన్నదా నాడు సోనియా బలి దేవత అన్నడు, నేడు దేవత అంటున్నడు. నాడు తెలంగాణ ఉద్యమానికి ద్రోహం చేసాడు, వెన్నుపోటు పొడిచాడు. వక్రీకరించిన మాత్రాన తెలంగాణ చరిత్ర చెరిగిపోదు కేసీఆర్ గారి కీర్తి ఎన్నటికీ పోదు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎక్కడా పెట్టలేదని రేవంత్ మాట్లాడటం సిగ్గుచేటు. అవగాహనరాహిత్యం. సంగారెడ్డి కలెక్టరేట్ లోనే జూన్ 2, 2015 నాడు నేను, ఎమ్మెల్యే, కలెక్టర్ రాహుల్ బొజ్జా కలిసి విగ్రహం ఆవిష్కరించాం. అమరుల స్తూపం కూడా ఆవిష్కరించాం. సచివాలయం ముందు అమరుల స్తూపం ముందు తెలంగాణ తల్లి కాంస్య విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేసారు. భారత మాతను ఏ పార్టీ మార్చలేదు మార్పు మార్పు అని ఏం చేసావు కేసీఆర్ కిట్ బంధు, న్యూట్రీషన్ కిట్టు బంధు, దళిత, బీసీ, రైతు బంధు బంద్ పెట్టినవు. గురుకులాల్లో 49 మంది విద్యార్థులు చనిపోవడం నువ్వు తెచ్చిన మార్పు టీజీ చేయడం, తెలంగాణ తల్లిని మార్చడం కాదు తెలంగాణ ద్రోహ చరిత్ర నీది రేవంత్ రెడ్డి





# జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 తెలుగు వెలుగు:**

హైదరాబాద్ నగరంలోని త్యాగరాయ జ్ఞాన సభ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మర్పల్లి మండల పరిధిలోని పిలిగుండ్ల ప్రాథమికోన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఎండి.మోసిన్ రాష్ట్రస్థాయిలో జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా గణిత ఫోరం ఆధ్వర్యంలో ఎండి. మోసిన్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్ముందు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా గణిత ఫోరం బృందానికి ఎండి.మోసిన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న

## మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 11 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి పట్టణములో ఆర్.జి గార్డెన్ నందు చీర్ల.భాస్కర్ కూతురు శివాని వివాహం సాయి రాహుల్ తో గుండ్రాతి మురళీధర్ గౌడ్ కూతురు డాక్టర్.తేజస్విని వివాహం సాయి దిగ్విజయ్ గౌడ్ తో వెంకటేష్ గౌడ్ (ఆర్.టి.సి) కూతురు అమూల్య వివాహం శ్రేహిత్ తో.బి.ఆర్.ఎస్ నాయకులు యుగంధర్ రెడ్డి మేన కోడలు అమూల్య వివాహం నవీన్ రెడ్డితో బాల కొండయ్య కూతురు వివాహం ఈ వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి వధూవరులను ఆశీర్వదించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.నందిమల్ల.రమేష్ మనుమరాలు,మనుమడు పుట్టు చీర, పుట్టు పంచే కార్యక్రమములో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. చంద్రశేఖర్ రెడ్డివెంట వాకిటి.శ్రీధర్,నందిమల్ల. అశోక్, ఉంగ్లమ్. తిరుమల్ , చీర్ల.కేశవులు, నీలస్వామి, ఎం.డి.గౌస్,యాదయ్య సాగర్,ఖాదర్,సయ్యద్.జామేల్,అమరేందర్, ముద్దుసర్ తదితరులు ఉన్నారు.





# మీడియా ప్రతినిధులపై సినీనటుడు మోహన్ బాబు దాడి చేయడాన్ని ఖండించిన

## టియుడబ్ల్యూజేహెచ్ 143 ప్రెస్ క్లబ్

## .మండల అధ్యక్షుడు బుర్ల రమేష్.

**కొడిమ్యాల:డిసెంబర్11(తెలుగు వెలుగు).**

బుధవారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉన్న మీడియాకు జవాబుదారీగా ఉండాల్సిన వ్యక్తులు అసహనంతో భౌతిక దాడులకు పాల్పడడం సరైనది కాదని పేర్కొన్నారు. సమాజానికి వాస్తవాలు చెప్పడం కోసం పాత్రికేయులు వృత్తి నిబద్ధతతో పనిచేస్తారని అలాంటి మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్ బాబు మీడియాకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్ బాబు పై కేసు నమోదు చేయాలని కోరారు. మీడియా ప్రతినిధులపై భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగాధర్,మండల గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి సతీష్ రావు నాయకులు ప్రధాన కార్యదర్శి వెంకటేష్,ఉపాధ్యక్షుడు నరేష్, సత్యానందము కోశాధికారి రమేష్ . సభ్యులు గణేష్,శేఖర్,నాగార్జున, రవి,శ్రీనివాస్ చారి, రఫీ,మహిపాల్,శేఖర్ పాల్గొన్నారు.

# ఉత్సాహంగా 2వ రోజు కొనసాగిన కొడిమ్యాల మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

**కొడిమ్యాల:డిసెంబర్ 11(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం రోజున క్రీడలు కొనసాగినట్లు ఎంపీడీవో స్వరూప,ఎంఈఓ శ్రీనివాస్ లు తెలిపారు.జూనియర్ బాలికలకు వాలీబాల్ క్రీడాంశంలో పోటీలు నిర్వహించగా నమిలికొండ జట్టు ప్రథమ స్థానం,కొడిమ్యాల జట్టు ద్వితీయ స్థానం పొందాయి.కోకో మహిళల విభాగంలో ప్రథమ స్థానం నాచుపల్లి జట్టు,ద్వితీయ స్థానం కొడిమ్యాల జట్టు విజయం సాధించాయి. కబడ్డి మహిళల విభాగంలో ప్రథమ స్థానం తిరుమలపూర్ జట్టు, ద్వితీయ స్థానం కొడిమ్యాల జట్టు విజయం సాధించాయి. గురువారం రోజున అథ్లెటిక్స్ విభాగంలో బాలికలకు,బాలురకు, పురుషులకు, స్త్రీలకు అథ్లెటిక్స్ విభాగంలో పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్ జి ఎఫ్ కొడిమ్యాల మండల కార్యదర్శి బూట్ల రాజ మల్లయ్య తెలిపారు. పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమము గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించ నున్నారు. బహుమతులు ఎఎంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి అందించనున్నట్లు నిర్వాహణ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ మండల కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య ,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు హమీదుల్లా ఖాన్,ఉపాధ్యాయులు,సీనియర్ క్రీడాకారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# మేడిగడ్డ ప్రాజెక్టుకు ఏం కాలేదు...!

**కేసీఆర్‌ను బద్నాం చేయడానికి మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిందని చెప్పి**

**కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారం....**

**మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 11**

తెలంగాణ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ..,ఎస్సారెస్పీ ఫేస్ 1, ఫేస్ 2కు నీళ్లు ఇవ్వలేము యాసంగి పంట తక్కువ వేసుకోవాలని అధికారులు చెప్తున్నారు,ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం,రైతులకు యాసంగి పంట ముఖ్యమైనది.మేడిగడ్డ ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదు,నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చేతిలో నిర్ణయం ఉందని ప్రభుత్వం అంటోంది,డ్యామ్ సేఫ్టీ చట్టంలో ఎక్కడా ప్రాజెక్టు రిపేర్లు చేయడానికి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ పర్మిషన్ తీసుకోవాలని లేదు,వేల టీఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయి.రైతుల యాసంగి పంటకు చివరి తడి నీళ్లు ఇవ్వలేని పరిస్థితి వచ్చింది.మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ళ బ్యారేజీలపై పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది,నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి సూచనలు చేసే అధికారం మాత్రమే ఉంది,వేల టీఎంసీల నీళ్లు వెళ్లినా మేడిగడ్డ ప్రాజెక్టుకు ఏం కాలేదు రిక్టర్ స్కేల్‌పై 5.3 భూకంపం వచ్చినా మేడిగడ్డ ప్రాజెక్టుకు ఏం కాలేదు.కేసీఆర్‌ను బద్నాం చేయడానికి మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిందని చెప్పి కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారు,కమీషన్లు ఏం చేస్తాయి..కమీషన్లు అన్నం పెట్టవుపెద్ద ప్రాజెక్టు నిర్మాణంలో చిన్న తప్పులు జరగడం సహజం.. తప్పు జరిగితే చర్యలు తీసుకోండని అన్నారు.



# కార్మిక సంఘాలు కలసి మెలసి ఐక్యంగా ఉండాలి

**ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన రావుల**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 11 తెలుగు వెలుగు న్యూస్**

నూతనంగా ఎన్నికైన ఆటో యూనియన్ భారత రాష్ట్ర సమితి కార్మిక సంఘం అధ్యక్షులు తాత రాములు మరియు కార్యవర్గాన్ని మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ మొదటి నుండి మిమ్మలని నా అత్మీయులుగా చూశానని రాబోవు కాలంలో కూడా నా అండదండలు పుష్కలంగా ఉంటాయి అని భరోసా ఇచ్చారు. కార్మిక సంఘాలు కలసి మెలసి ఐక్యంగా ఉండి ప్రయాణికుల పట్ల ప్రేమ ఆప్యాయతలు కలిగివుండాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారముతో మీ సంఘ అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్. తిరుమల్ , నీలస్వామి,సయ్యద్.జమీల్,శ్రీనివాస్ గౌడ్, ముద్దాసర్, అమరేందర్,యాదయ్య సాగర్,బాలయ్య ఆటో యూనియన్ సభ్యులు అనిల్,శివ,పాషా,హఫీజ్,ఇబ్రహీం ఉన్నారు.



# సినీ నటుడు మోహన్ బాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టుల నిరసన

**- మద్దతు తెలిపి, నిరసన తెలియజేసిన బీజేపీ నాయకులు....**

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

నిన్న రాత్రి హైదరాబాద్లోని సినీనటుడు మోహన్ బాబు కుటుంబ గొడవల నేపథ్యంలో టీవీ-9 జర్నలిస్టు మరియు ప్రతినిధి మోహన్ బాబును వివరణ అడుగుతున్న సందర్భంలో టీవీ-9 లోగోను విసేరిసి, లోగో వైర్ తో జర్నలిస్టుపై దాడి చేయడం జరిగింది. దాడిని ఖండిస్తూ ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో హుస్నాబాద్ డివిజన్ ప్రెస్ క్లబ్ (జర్నలిస్టులు) మరియు టీవీ-9 జర్నలిస్టు పూదరి రమేష్ ఆధ్వర్యంలో నిరసన తెలుపగా, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి మద్దతు తెలుపుతూ నిరసన తెలియజేశారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకంగా ఉంటుందని, ప్రతి సమస్యను ప్రజలకు తేలియజేసే క్రమంలో సినీ రంగంలో ప్రముఖంగా ఉన్న మోహన్ బాబు మీడియాపై దాడి చేయడం ఆయన అహంకారంనికి నిదర్శనం, సిగ్గు చేటని అన్నారు. ఈ దాడిని భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తూ, నటుడు మోహన్ బాబును అరెస్టు చేయాలని బత్తుల శంకర్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, బీజేపీ సీనియర్ నాయకులు కాయిత అరుణ్ రెడ్డి, వరియోగుల అనంతస్వామి, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, అక్కన్నపేట మండల ఉపాధ్యక్షులు లావుడ్యా వీరా నాయక్, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య , బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, నాయకులు పోగుల రవీందర్, మీడియా సోదరులు, వివిధ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.




# 14న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

**లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చు**

**రాజీమార్గమే రాజామార్గం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్.**

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 11**




రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారం తో సత్వర పరిష్కారం పొందవచ్చు అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి అన్నారు. ఈ మేరకు ఈరోజు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 14వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# పలు వివాహం వేడుకలో పాల్గొన్న

**-మాజీ మంత్రి మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 11 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ సబిరెడ్డి యుగంధర్ రెడ్డి మేనకోడలు వివాహ వేడుక కొత్తకోట లోని ఆనంద్ కన్వెన్షన్ లో వివాహ వేడుక లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపినారు. మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు వేడుకలో షేక్ జహంగీర్,వనపర్తి జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు వక్స్ ఆస్తుల రక్షణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్ నాయకులు. కిషోర్ కుమార్ రెడ్డి, అమరేందర్, ముధసిర్ తదితరులు పాల్గొన్నారు.



# వసతి గృహాల్లో నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 తెలుగు వెలుగు :**

బుధవారం బొమ్మరాస్ పేట మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంటగదిని, విద్యార్థులకు అందించే బియ్యాన్ని పరిశీలించారు. వంట కోసం, తాగునీటి కోసం నాణ్యతను పరిశీలించేందుకు 12 వేల హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్ కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాలలో త్రాగునీటిలో ఏదైనా బ్యాక్టీరియా ఉన్నట్టు తెలుసుకోవడానికి ఇట్టి వైల్ ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.వంట చేసేటప్పుడు, విద్యార్థులకు భోజనం వడ్డించే క్రమంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సిబ్బందికి సూచించారు.వసతి గృహాలకు సరఫరా చేస్తున్న బియ్యం బాగు లేనట్లయితే తిరిగి పంపించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.విద్యార్థినీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తూనే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల గదులను పరిశీలించి విద్యార్థినిలతో భోజనం సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల విషయాలను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో వెంకన్న గౌడ్, ప్రిన్సిపాల్ విక్రమ్ సింగ్ రాథోడ్ లు ఉన్నారు.





## ఈ నెల 14న జాతీయ మెగాలోక్ అదాలత్

# రాజీయే రాజమార్గం

**లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా ఎస్పీ కె . నారాయణ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 తెలుగు వెలుగు:**



ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, తెలిపినారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసు లు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని ఎస్పీ తెలియజేయడం జరిగింది.

# విద్యాభారతి కి జాతీయ స్థాయి అవార్డు

**మొదటి స్థానం అందుకున్న విద్యా భారతి సంస్థ డైరెక్టర్ సురభి శరత్ కుమార్**

**తెలుగు వెలుగు అదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 11**

మంచిర్యాల జిల్లా విద్యా భారతి విద్యా సంస్థకు మంగళ వారం నాడు బెంగుళూరు లోని తాజ్ హెూటల్ లో జరిగిన డైనమిక్ ఎడ్యుకేటర్స్ సమ్మిట్ 2024 లో స్టేట్ బోర్డ్ స్కూల్స్ విభాగంలో వినూత్న పద్దతిలో విద్యాబోధనకు గాను జాతీయ స్థాయి మెదటి స్థానం సాధించిని అవార్డు అందుకున్నట్లు సంస్థ డైరెక్టర్ సురభి శరత్ కుమార్ ఒక ప్రకటన లో తెలియజేసారు.ఎడ్యుకేషన్ టుడే వారు నిర్బహించిన సర్వే లో 3246 ఓట్లు పొంది ఈ అవార్డు స్వంతం చేసుకునట్టు వారు తెలిపారు. సంస్థ సిల్వర్ జూబ్లీ వేడుకలకు సిద్దమవుతున్న వేళ ఈ అవార్డు విద్యా భారతి పరివారానికి శోభ తెచ్చి నట్టు వారు తెలిపారు. వోటింగ్ ద్వారా అవార్డు రావడానికి కారణమైన అందరికి ఈ సందర్బంగా ధన్యవాదాలు తెలియజేసారు




# పాఠశాలకు రాని విద్యార్థులను పాఠశాలకు వచ్చే విధంగా చూడాలి

**-ఎన్.శంకర్, మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.**

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

ఈరోజు సదాశివపేట మండలంలోని కేజీబీవీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపూర్,ప్రాథమిక పాఠశాలలు నిజాంపూర్ మరియు మార్కండేయనగర్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ముందుగా కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అందించే అల్పాహారం పరిశీలించి రుచి చూడడం జరిగిందని,అల్పాహారం రుచికరంగా ఉండాలని, విద్యార్థులకు వడ్డించే కూరగాయలు తాజాగా లేవని,తాజా కూరగాయలు వండనట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. నిజాంపూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మాట్లాడడం జరిగిందని, మార్కండేయ నగర్ పరిసరాలలో గల ఇటుక బట్టీల వద్దకు వెళ్లి, బడికి పేర్లు లేని విద్యార్థులను బడిలో చేర్పించాలని తెలుపడం జరిగిందని,నిజాంపూర్ మరియు మార్కండేయ నగర్ ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా తెలుగు మరియు ఆంగ్లం చదివించి,వ్రాయడం జరిగిందని,గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించడం జరిగిందని తక్కువ సామర్థ్యం కలిగిన విద్యార్థులపై ప్రత్యేక పెట్టి, వారికి కూడా కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా చూడాలని తెలపడం జరిగిందని, బడికి చాలా రోజులుగా రాని విద్యార్థులు వివరాలు తెలుసుకొని, తల్లిదండ్రులకు వద్దకు వెళ్లి ప్రతిరోజు విద్యార్థులను పాఠశాలకు పంపించాలని తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎం లు అరుణ, పుష్పలత,అక్బర్ ఇంచార్జి హెచ్.ఎం అశోక్, ఎస్.ఓ లలిత మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్ శంకర్ తెలిపారు.






# ఇందిరమ్మ ఇల్లు మొబైల్ అప్లికేషన్ పై గ్రామసభలో అవగాహన

**తెలుగు వెలుగు ప్రతినిధి**

(వై) శాఖాపూర్ గ్రామపంచాయతీ గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్ రోజారెడ్డి,మిషన్ భగీరథ ఏఈ దేవన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు న్యాయవాది,కావలి గోవింద్ బుధవారం ఉదయం గ్రామసభలో ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్లపై అవగాహన సదస్సు నిర్వహించారు,ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ అప్లికేషన్ పై పంచాయతీ కార్యదర్శి,ఇంకో అధికారికి జిల్లా కలెక్టర్ సంపూర్ణ అవగాహన కలిగే శిక్షణ ఇచ్చారని ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని,ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారి ఇంటికి వచ్చిన అధికారులకు సహకరించాలని ఎంపీ ఓ రోజా రెడ్డి శాఖాపూర్ గ్రామసభలో అవగాహన కల్పించారు,అదేవిధంగా శాఖపూర్ గ్రామ ప్రజలకు గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామంలో గుండుబావి ద్వారా గ్రామపంచాయతీ మంచినీటి సరఫరా చేసేవారు గుండు బావి పైకప్పు నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం జరిగిందనిఆమె అన్నారు, కాంగ్రెస్ నాయకుడు న్యాయవాది కావలి గోవింద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మెగారెడ్డి శాఖపూర్ గ్రామాన్ని దత్తకు తీసుకోవడం మా అదృష్టమని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా మా ఎమ్మెల్యే మెగారెడ్డి దృష్టిలో ఉంచామని మా గ్రామ ప్రజలకు మా వంతు కృషి చేస్తానని అయన అన్నారు. గ్రామ సభలోగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి

**పి ఆర్ టి యు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు..రాచర్ల శ్రీనివాస్**

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 11**

తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సమగ్ర శిక్ష ఉద్యోగుల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షకు పీ ఆర్ టి యు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్ సంపూర్ణ మద్దతు తెలుపుతూ నిరసన దీక్షను ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంగా రాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ..గత పది సంవత్సరాల పైగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సుదీర్ఘకాలం సేవలు అందిస్తూ..ప్రభుత్వాలు సక్రమంగా నిలవడానికి మాత్రమే కాకుండా విద్యా పరిధికి విశేషంగా కృషి చేస్తున్నారు..ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా సేవలందిస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు తమ జీవన విధానంలో అభద్రతా భావానికి గురవుతూ చాలీసాలని జీతంతో సతమతమవుతున్నారు..సర్వ శిక్ష అభియాన్ వ్యవస్థలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది అనేక ప్రభుత్వాలు గత పది సంవత్సరాలు పైగా సర్వీస్ రెగ్యులర్ చేస్తామంటూ ఎన్నికల సందర్భంగా మభ్యపెడుతున్నారు..శాసనసభ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఉద్యోగులందరినీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రెగ్యులర్ చేస్తానంటూ ఎన్నికల సందర్భంలో హామీ ఇచ్చిన విషయాన్ని నిలబెట్టుకోవాలి... ఎస్ఎస్ఏ లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి... ఈ విషయంలో ఒక రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే కాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా చొరవ చూపుతూ ఉద్యోగుల సర్వీస్



రెగ్యులరేషన్ కు కృషి చేయాలి.. పీజీలు పిహెచ్డీలు లాంటి ఉన్నత విద్యను అభ్యసించి కూడా తక్కువ వేతనంతో పనిచేస్తున్నటువంటి ఎస్ ఎస్ ఏ లోని ఉద్యోగులందరికీ కనీసం మినిమం స్కేలు అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలీ ఈ విషయంలో పిఆర్టియు తెలంగాణ సంపూర్ణ మద్దతు ఉంటుందని పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపకులు శాసనమండలి మాజీ చీఫ్ విప్ శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముదిరేసి చెన్నయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా రాష్ట్రస్థాయిలో సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాకుండా న్యాయపరమైన డిమాండ్ సాధన కోసం ప్రభుత్వ పెద్దలకు విన్నవేస్తూ హక్కుల సాధన కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా రాచర్ల శ్రీనివాస్ తెలియజేశారు.

# మీడియా ప్రతినిధులకు క్షమాపణ చెప్పకపోతే తాటాతీస్తాం....

**మీడియా పైన దాడి హేయమైన చర్య... తక్షణమే మోహన్ బాబుని అరెస్టు చేయాలి...**

**తీన్మార్ మల్లన్న టీం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఘనపురం శ్రీనివాస్ డిమాండ్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 తెలుగు వెలుగు :**



తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో మోహన్ బాబు మంచు మనోజ్ గత కొన్ని రోజులుగా పరస్పర వ్యాఖ్యలు చేసుకోవడం జరుగుతుందని , ఈ నేపథ్యంలో కవరేజ్ కి వెళ్ళిన మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు అతని అనుచరులు దాడి చేయడం మంచి సంస్కృతి కాదని తీన్మార్ మల్లన్న వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఘనపురం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దేశంలో మీడియా అత్యున్నత స్థానాన్ని కలిగి ఉందని అలాంటి మీడియా పైన దాడి చేయడం సిగ్గుచేటని ఈ సందర్భంగా వారు తెలిపారు. తండ్రి కొడుకుల పంచాయతీలు ఏమున్నా కానీ బయటికి రాకుండా ఉండాలని బయటికి తెలిస్తే దాన్ని మీడియా కవరేజీ తప్పదని , కవరేజ్ కి వెళ్ళిన మీడియా ప్రతినిధుల పైన చిందులేసి దాడి చేయడం సభబు కాదని హెచ్చరించారు, మరలా ఇలాంటి సంఘటనలు జరగకుండా , తక్షణమే మీడియా ప్రతినిధులకు , తెలంగాణ మీడియా సమాజానికి మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గతంలో కూడా ప్రజాప్రతినిధలపై అనేక ఆరోపణ చేసిన సంగతి తెలిసిందే మోహన్ బాబు సినిమా లో దాడి చేయడం దుర్భాషలాడడం ప్రేక్షకులకు వినోదాన్ని అందించవచ్చు కానీ నిజజీవితంలో ఇలాంటివి చేస్తే మైండ్ దొబ్బి ఉండొచ్చని ప్రజలు అనుకుంటారని మరియు సిగ్గుమాలిన చర్యగా ప్రజలు పేర్కొంటారు . కాబట్టి మళ్ళీ ఇలాంటి చర్యలు పునరావతమైతే , దుర్భశలాడడం దాడి చేయడం చేస్తే చూస్తూ ఊరుకోమని తీవ్ర స్థాయిలో సమాధానం ఉంటుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించరు.

# జర్నలిస్టుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో రిపోర్టర్ ఎండి యూసుఫ్**

**సినీ హీరో మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి**

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 11**

విధి నిర్వాహణలో ఉన్న జర్నలిస్ట్ పై దాడి చేయడం సరికాదని,దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఎండి యూసుఫ్ పేర్కొన్నారు.మోహన్ బాబుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. మోహన్ బాబు ఫ్యామిలీలో గొడవల కారణంగా జర్నలిస్టులు మంచు మనోజ్ తో పాటు మోహన్ బాబు ఇంటికి వెళ్లి గొడవల గురించి వివరణ అడగగ విచక్షణ కోల్పోయిన మోహన్ బాబు జర్నలిస్ట్ పై దాడికి దిగి అతని చేతిలో ఉన్న మైక్ లాక్కోని దానితో కొట్టడం హేయమైన చర్యగా అభివర్ణించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభమైన మీడియా పట్ల దురుసుగా ప్రవర్తించేవారి పట్ల కటిన చర్యలు తీసుకోవాలని అన్నారు.



# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన

**పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 11**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని చౌకన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైద్యనాథ్ పాటిల్ గారి సోదరుడు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో వారితోపాటు పల్లవి పరశురాం మాజీ సర్పంచ్,శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులు,అర్జున్ మాజీ ఎంపిటిసి,సురేష్,గొల్ల పండరి, వైద్యనాథ్, మచుకురి పండరి తదితరులు పాల్గొన్నారు



# సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత వహించాలి సిఐ రమేష్

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 11కొమరం జిల్లా**

మండలంలోని జనగామ గ్రామాన్ని భుధవారం కౌటాల సిఐ ముత్యం రమేష్, ఎస్ఐ ఎన్ మధుకర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆదేవిధంగా 100 డయల్, పులుల కదలికల పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పేదలకు 50 దుప్పట్లను, యువతకు వాలీ బాల్ కిట్‌ను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు గుడ్‌న్యూస్.. తెలంగాణలో క్రిస్మస్ సెలవులను ప్రకటించిన ప్రభుత్వం

**(హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. క్రిస్మస్ పండగకు సెలవులను ప్రకటించింది. హైదరాబాద్ తోపాటు తెలంగాణలోని అన్ని జిల్లాల్లోనూ వరుసగా మూడు రోజులు సెలవులు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. డిసెంబర్ 24 నుంచి 26 వరకు ప్రభుత్వం క్రిస్మస్ సెలవులను ప్రకటించింది. డిసెంబర్ 24న క్రిస్మస్ ఈవ్, 25న క్రిస్మస్ కాగా, 26న బాక్సింగ్ డేతోపాటు జనరల్ హాలీడే కావడంతో వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి.లి



# యువత క్రీడల్లో రాణించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...**

**తెలుగు వెలుగు ప్రతి నిధి కరీంనగర్ డిసెంబర్ 11**

యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.కరీంనగర్ పట్టణం 11 డివిజన్ బిజెపి నాయకుడు కోట శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జిపి యంగ్ స్టార్స్ క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు ,బ్యాట్లను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసే ప్రోగ్రాం నిర్వహించారు.. ప్రోగ్రాం నిర్వాహకులు, బిజెపి నాయకులు కోట శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ 11వ డివిజన్ లో ఉన్న యువత క్రీడల్లో రాణించడానికి తన వంతు ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు, బ్యాట్లు అందించడం జరిగిందన్నారు..రానున్న రోజుల్లో క్రీడాకారులకు మరిన్ని సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, బొంత కళ్యాణ్ చంద్ర,రాష్ట్ర మహిళా మోర్చా సభ్యురాలు గాయత్రి,మానకొండూరు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కత్తి ప్రభాకర్ గౌడ్ , 11 డివిజన్ ఇంఛార్జ్ భాస్కర్, బూత్ అధ్యక్షులు కనకరాజు,భూమయ్య,విజయ్,మానకొండూరు జిల్లా నాయకులు బైరి శ్రీను, విజయ్, సత్యం, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు..





# వివాహ వేడుకల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే లు పట్లోళ్ల సంజీవరెడ్,తోట లక్ష్మికాంతరావు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 11**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని మార్డి గ్రామానికి చెందిన యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి కుమారుని వివాహ వేడుకలు ఎస్వీఆర్ కన్వెన్షన్ హాల్ మేడ్చల్ హైదరాబాద్ లో జరుగగా అట్టి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంత రావు ఈ కార్యక్రమంలో వారితోపాటు జిత్తు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# రామాలయంలో ఘనంగా గీత జయంతి

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 11:**

హత్నూర మండల పరిధిలోని నస్తీపూర్ శ్రీరామ కాలనీ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా గీతా జయంతి మహోత్సవం నిర్వహించారు. మార్గశిర శుద్ధ ఏకాదశి సందర్భంగా బుధవారం ఉదయం 9 గంటల నుండీ ఏకధాటిగా గీతా పారాయణం నిర్వహించారు. హత్నూర మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు ఇట్టి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొని గీతా పారాయణం కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఒక్కరూ భగవద్గీతను ఆచరించాలని అప్పుడే మానవ జన్మ సార్థకం అవుతుందని , ప్రతి మానవుడు గీత చూపిన బాటలో నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు, మహిళలు, బాల బాలికలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# రద్దీ సమయాల్లోనూ స్పర్శ దర్శనం

## స్పర్శదర్శనంపై శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం

**శ్రీశైలం, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

స్పర్శదర్శనంపై శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న రోజుల్లోనూ భక్తులకు స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు శ్రీశైలం దేవస్థానం నూతన ఈవో శ్రీనివాసరావు కీలక ప్రకటన చేశారు. శని, ఆది, సోమవారాలు, పండుగ రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఆయా సమయాల్లో స్పర్శదర్శనాలు, అభిషేకాలు నిలిపివేస్తూ శ్రీశైలం దేవస్థానం గతంలో నిర్ణయం తీసుకుంది. అయితే.. భక్తుల విజ్ఞప్తితో దేవస్థానం వైదిక కమిటీ, అధికారులతో చర్చించి రద్దీ సమయాల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. రద్దీ రోజుల్లో నాలుగు విడతల్లో అలంకార దర్శనం, మూడు విడతల్లో స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు చెప్పారు. అలాగే.. సర్వదర్శనం క్యూలైన్లలో సాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోజుకు మూడు విడుతల్లో స్వామివారి స్పర్శ దర్శనానికి అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. గతంలో మాదిరిగానే స్పర్శదర్శనం టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని.. కరెంట్ బుకింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. శ్రీశైలం ఆలయ దర్శన వేళల్లోనూ మార్పులు చేశామన్నారు ఈవో శ్రీనివాసరావు. ఇక.. కొద్దిరోజుల క్రితమే ఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు.. శ్రీశైల దేవస్థానం సిబ్బంది సహకారంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఈ క్రమంలోనే.. సర్శదర్శనం విషయంలో భక్తుల విజ్ఞప్తులు, సూచనల మేరకు నాలుగు రోజుల క్రితం వైదిక కమిటీ సభ్యులు, దేవస్థానం విభాగాల అధికారులు, పర్యవేక్షకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలోనే.. భక్తులకు విడతలవారీగా మల్లన్న స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అటు.. శ్రీశైలం మల్లన్నను నిత్యం వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. పండుగల సమయాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా.. కార్తీక మాసం, మహాశివరాత్రి రోజుల్లో శ్రీశైలం భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుంది.



## అమెరికాతో
## అదానీ పోర్ట్స్ రుణ ఒప్పందం ఉపసంహరణ

### 553 మిలియన్ డాలర్ల ఒప్పందం వెనక్కి

**న్యూఢిల్లీ, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

అమెరికా ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ)తో కుదుర్చుకున్న 553 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని భారత బిలియనీర్ అదానీకి చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఏపీఎస్ఈజడ్) లిమిటెడ్ ఉపసంహరించుకుంది. శ్రీలంక రాజధాని కొలంబోలో ఓడ రేవు అభివృద్ధికి గాను ఈ రుణం ఒప్పందం కుదుర్చుకుంది. అయితే, ఇప్పుడీ ఒప్పందం నుంచి వెనక్కి తగ్గినట్టు సోమవారం రాత్రి ఏపీఎస్ఈజడ్ ఫైలింగ్‌ను బట్టి తెలిసింది. రుణ ఒప్పందం నుంచి వెనక్కి తగ్గిన నేపథ్యంలో కంపెనీ తన ఆదాయం, ఇతర మూలాల నుంచి వచ్చిన డబ్బు, మూలధనం నుంచి ఖర్చు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. కాగా, అదానీపై ఇటీవల అమెరికాలో తీవ్ర అభియోగాలు నమోదయ్యాయి. సోలార్ ప్రాజెక్టుల కోసం భారత్‌లో ప్రభుత్వ అధికారులకు ముడుపులు ఇచ్చేందుకు అమెరికాలోని పెట్టుబడిదారుల నుంచి 265 మిలియన్ డాలర్లు సేకరించినట్టు కేసు నమోదైంది. అయితే, అమెరికా ఆరోపణలను అదానీ గ్రూప్ కొట్టిపడేసింది. అదానీ ప్రస్తుతం ఆసియా కుబేరుల్లో రెండోస్థానంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ తొలి స్థానంలో కొనసాగుతున్నారు.



## గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

### ఈనెల 15, 16న జరగనున్న పరీక్షలు

### హాల్‌టికెట్ల జారీలో ప్రత్యేక చర్యలు

### జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్ల కేటాయింపు

**హైదరాబాద్, డిసెంబర్11తెలుగు వెలుగు:**

గ్రూప్– 2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగే ఈ పరీక్షల కోసం సెంటర్ల వద్ద పకడ్బందీ చర్యలను చేపట్టనుంది. మరోవైపు ఇప్పటికే హాల్ టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు టీజీపీఎస్సీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభ్యర్థుల ఇబ్బందులను నివృత్తి చేసేందుకు జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఫోన్ నెంబర్లతో కూడిన జాబితాను వెబ్ సైట్ లో విడుదల చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040–23542185 లేదా 040–23542187 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ–మెయిల్ సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్–2 ఎగ్జామ్ లో భాగంగా%ూ%. మొత్తం 4 పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... పేపర్–1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్–2 ఉంటుంది. ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్–2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు.



# గడ్డి మందు తాగి నలుగురు ఆత్మహత్య.

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 11**

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కిరణ్ కుమార్ వెల్లడించారు ఆయన వివరాల ప్రకారం శివప్రసాద్ అనే వ్యక్తి ఆన్లైన్ ట్రేడింగ్ చేస్తూ అందులో నష్టాలు రావడంతో అప్పుల పాలై అప్పులు తీర్చలేక శివప్రసాద్ తన కుటుంబ సభ్యులు అయిన తండ్రి సముద్రాల మొండయ్య తల్లి శ్రీదేవి అక్క చైతన్యలు అందరు గడ్డి మందు తాగగా వారందరూ చికిత్స పొందుతూ తేదీ 11 12 24 మరణించారు వారు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న తాండూర్ సీఐ కుమార్ స్వామి ఎంజెఎం ఆస్పత్రి వరంగల్ పూర్తి వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కిరణ్ కుమార్ వెల్లడించారు.




# వివాహ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుడు

### మున్సిపల్ కౌన్సిలర్ కంచెరవి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 11 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి జిల్లా కేంద్రం 6 వార్డు తిరుమల కాలనీ కి చెందిన పెబ్బేటి లక్ష్మీ రంగన్న వారి కుమారుడు భీముడు పెళ్లి వధూవరులను కౌన్సిలర్ కంచరవి ఫ్యామిలీ... పాల్గొని ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## నైపుణ్యం వెలికి తీయడమే లక్ష్యం

**తెలుగు వెలుగు పెబ్బేరు**

పల్లెల్లో ఉన్నటువంటి విద్యార్థుల యువకుల నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావడానికి సీఎం కప్ క్రీడా పోటీలు లక్ష్యమని ప్రత్యేక అధికారి నాగేంద్రం అన్నారు పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో పి జెపి క్యాంపు క్రీడా మైదానంలో బుధవారం సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీడీవో రవీందర్ ప్రారంభించారు క్రీడ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్యేక అధికారి నాగేంద్రం పల్లెల్లో ఉన్నటువంటి పల్లెల్లో ఉన్నట్టు వంటి యువకులను గుర్తించడానికి వారిగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని,ఇక్కడ గెలుపొందిన విద్యార్థులు యువకులే కాక ఓటమిపాలైన జట్లలో నుండి కూడా వారి నైపుణ్యాన్ని బట్టి జిల్లాస్థాయి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఆడుతున్న క్రీడలలో పాల్గొనే వారు ఎక్కువ శాతం నుండి వచ్చిన వారేనని వారి నైపుణ్యంతో క్రీడాలలో పేరుగాంచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు కాబట్టి పల్లెలో ఉన్నట్టు వంటి విద్యార్థి విద్యార్థులను యువకులను క్రీడా పాల్గొనేందుకు సీఎం నిర్వహించడం జరుగుతుందని దీంతో వారి ప్రతిభ వెలికి తీయడం జరుగుతుందని కాబట్టి అందరూ క్రీడా స్ఫూర్తితో పోటీలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ ఎద్దుల కర్ణశ్రీ సాయినాథ్,మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని పొండేశ్వరి, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు,మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,కారుపాకు వెంకట రాముడుయాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు సుమతి,ఎల్లయ్య యాదవ్, ఎల్లస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకుడు యుగంధర్ రెడ్డి, పెబ్బేరు మండల యువజన అధ్యక్షుడు రాజేష్,యూత్ అసెంబ్లీ అధ్యక్షుడు సాయి రెడ్డి,యూత్ కాంగ్రెస్ సభ్యులు నరేష్ నాయుడు, ఇన్చార్జి యువ నాయకులు, మల్లేష్ యాదవ్,శివకుమార్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.









## సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండించిన

### మండల ప్రెస్ క్లబ్ఉపాధ్యక్షులు రాజిపేట నాగేష్ ముదిరాజ్

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**



సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్ట్ లపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని

శివంపేట మండల పత్రిక విలేకరుల ఉపాధ్యక్షులు రాజిపేట నాగేష్అన్నారు.మీడియా ప్రతినిధులు,జర్నలిస్టు లపై ఇలాంటి దాడులు మీడియా స్వేచ్ఛను అణచివేతకు, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ప్రయత్నంగా వరిగణించబడతాయన్నారు.జర్నలిస్టులు సమస్యలను సమాజానికి అవగాహన కల్పించడంలో,ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనీ,ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అన్నారు. మీడియా స్వేచ్ఛను నిర్భయంగా ప్రోత్సహించేందుకు, జర్నలిస్ట్ ల హక్కులను సంరక్షించేందుకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటనపై దర్యాప్తు జరిపి, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.సినీ పరిశ్రమ, ఇతర ప్రముఖులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని శివంపేట మండల పత్రిక విలేకరుల ఉపాధ్యక్షులు రాజిపేట నాగేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

### :రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసీ)

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్.డిసెంబర్ 11.**

సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్ట్ లపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాయికల్ మండల ప్రెస్ క్లబ్(జేఏసీ)అధ్యక్ష, కార్యదర్శులు వాసరి రవి,కడకుంట్ల జగదీశ్వర్ అన్నారు.మీడియా ప్రతినిధులు,జర్నలిస్టు లపై ఇలాంటి దాడులు మీడియా స్వేచ్ఛను అణచివేతకు, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ప్రయత్నంగా పరిగణించబడతాయన్నారు.జర్నలిస్టులు సమస్యలను సమాజానికి అవగాహన కల్పించడంలో,ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనీ,ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అన్నారు. మీడియా స్వేచ్ఛను నిర్భయంగా ప్రోత్సహించేందుకు, జర్నలిస్ట్ ల హక్కులను సంరక్షించేందుకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటనపై దర్యాప్తు జరిపి, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.సినీ పరిశ్రమ, ఇతర ప్రముఖులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ కోశాధికారి మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి,చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సాంస్కృతి కార్యదర్శి రాజు రెడ్డి,సీనియర్ పాత్రికేయులు, నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు సింగిడి శంకరయ్య,నాగమల్ల శ్రీకర్,గుర్రాల వేణు, ఎండి ముజాఫర్, బొమ్మకంటి వెంకటరమణ,బొంగోని శ్రీనివాస్,పటేల్ నరేందర్ రెడ్డి,ఎండీ. రసూల్,రవి,కార్యవర్గ సభ్యులు కళ్లెం శ్రీనివాస్,ఇమ్మడి విజయ్,లింబాద్రి గౌడ్ బాపురపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన

### మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ 11**

నిజాంపేట్ మండలం జమ్మికుంట గ్రామానికి చెందిన పట్లోళ్ల విఠల్ రెడ్డి గారి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులు పాపి రెడ్డి గారిని పరామర్శించి మరియు కంగ్టి మండలం తడ్కల్ గ్రామానికి చెందిన హనుమంత్ రెడ్డి గారు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ జడ్పిటిసిలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఆంజనేయులు సేట్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుర్గారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,%జూఖఎం% చైర్మన్ దుర్గారెడ్డి మాజీ సర్పంచ్లు సాయిలు, సాయిలు, మాజీ ఎంపీటీసీ అంబన్న,నాయకులు మాణిక్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజు పటేల్, బసవరాజ్ తదితరులు ఉన్నారు.





# అవకాశం ఇస్తే ఇలా చేస్తారా..?

## వైసీపీ పాలనను ఎండగట్టిన బీజేపీ నేత విష్ణుకుమార్

**విజయవాడ, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ఆర్థిక స్కాంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. 2019-24 మధ్య ఏపీని అన్ని విధాలా నాశనం చేశారని మండిపడ్డారు. వైఎస్ బిడ్డగా అవకాశం ఇస్తే అడ్డగోలుగా దోచేశారని ఆరోపించారు. ఈసారి రెండు స్థానాలు కూడా జగన్‌కు వచ్చే అవకాశం లేదన్నారు. జగన్ చేసిన అన్ని స్కాంల పైన ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను పెట్టాలని సీఎంను కోరుతున్నామన్నారు.వైసీపీ నాయకులు చాలా మంది దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. కాకినాడ పోర్ట్‌ను కేవీ రావును బెదిరించి లాక్కున్నారన్నారు. వాటిపై విచారణ చేసి కేవీ రావుకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. జగన్ - అదానీ మధ్య జరిగిన ఒప్పందంలో రూ.1750 కోట్లు అవినీతి జరిగిందన్నారు. జగన్ డబ్బులు తీసుకున్నట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయన్నారు. ఈ స్కాంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోపిడీలు చేసి ఎవరికి వారు ఆర్థికంగా దోచుకుంటే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ములను కొట్టేసిన వారిని శిక్షించాలన్నారు. జగన్ ధన దాహానికి ఇప్పుడు ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. రూ.650 కోట్లకు గంగవరం ప్రాజెక్టును ఎలా అప్పగించారని ప్రశ్నించారు. "అదానీ ఏమైనా నీ తల మీద తుపాకీ పెట్టి ఇవ్వమన్నారా" అని జగన్‌ను ప్రశ్నించారు. జగన్ హయాంలో అత్యంత దారుణంగా, నిస్సిగ్గుగా దోపిడీ చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కో విషయం తెలుస్తుంటే మతిపోతోందన్నారుర. విశాఖలో అడ్డగోలుగా భూములను భయపెట్టి దోచుకున్నారని విమర్శించారు. ప్రైవేటు ఆస్తులను కూడా బలవంతంగా లాక్కున్నారన్నారు. జగన్ తన ఇంటిని మొత్తం పూర్తిగా మూసి వేశారని.. ఒకసారి వాస్తును కూడా పరిశీలించాలని హితవు పలికారు. "వచ్చే ఎన్నికలలో ఎలాగూ వైసీపీ ఓటమి ఖాయమని.. కనీసం మీరైనా అసెంబ్లీకి వచ్చేలా పని చేసుకోండి" అంటూ బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.



# శ్రీ చౌడేశ్వరి మాత (మహా దేవి) విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి హాజరైన

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్ పల్లి నియోజకవర్గం బాగ్అమీర్ లోని దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు యాదవుల కుల దైవం శ్రీ చౌడేశ్వరి మాత (మహా దేవి) విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే మాహాదేవి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్ గజానంద్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# సిటీ నడిబొడ్డున పెట్రోల్ ట్యాంకర్లో మంటలు

**న్యూఢిల్లీ, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

హైదరాబాద్ నాంపల్లి ఏక్‌మీనార్ కూడలిలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద అగ్నిప్రమాదం సంభవించింది. హెచ్‌పీ బంక్‌లో హిందుస్థాన్ పెట్రోలియం ట్యాంకర్ పెట్రోల్ నింపడానికి బంకు వద్దకు వచ్చింది. పెట్రోల్ బంక్ లోపలికి వెళ్లాక, అందులోని పెట్రోల్‌ను అన్‌లోడ్ చేయాలి అందుకు ట్యాంక్‌పై ఉన్న లిడ్ తెరుచుకునే క్రమంలో మంటలు చెలరేగాయి. సమయానికి అక్కడ ఉన్నవారు, ట్యాంక్ డ్రైవర్, స్థానికులు పరుగులు తీయడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే అటుగా వెళ్తున్న గోశామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి చాకచక్యంగా వ్యవహరించి పెట్రోల్ బంక్‌లోకి వెళ్లకుండా ట్యాంకర్‌ను నిలువరించి బయటకు తీసుకువచ్చారు. "నేను గోషామహల్ వెళ్తున్న క్రమంలో పెట్రోల్ ట్యాంకర్ నుంచి మంటలు చెలరేగటం చూశాను. ఆ మంటలు బంక్‌కు వ్యాప్తి చెందితే చాలా ప్రమాదం జరుగుతుంది. అలా కాకుండా ట్యాంకర్‌ను బయటకు రప్పించాను. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాను. వారు వచ్చి మంటలు అదుపు చేశారని అన్నారు. పెట్రోల్ బంక్‌లో ఉన్నవారిని బయటకు పంపించిన తరువాత అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనాస్థలికి అగ్నిమాపక సిబ్బంది, వాటర్ ఫోర్స్, మల్టీ పర్పస్ ఫోర్స్ వచ్చాయి. నాలుగు అగ్నిమాపక శకటాలతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పెట్రోల్ బంక్‌కు మంటలు వ్యాపించి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని హైదరాబాద్ జిల్లా అగ్నిమాపక అధికారి వెంకన్న తెలిపారు. ఈ రోజు మధ్యాహ్నం ఏక్‌మినార్ దగ్గర పెట్రోల్ బంకులో అగ్నిప్రమాదం జరిగింది. అది పెట్రోల్ ట్యాంకర్ అందులో 15కేఎల్ పెట్రోల్, 5కేఎల్ డీజీల్ ఉంది. ఈ రెండింటిని అన్‌లోడ్ చేసుకోడానికి ట్యాంకర్ వచ్చింది. వాటి చాంబర్స్ తెరవాలి అంటే వాళ్లకి ఓటీపీ వస్తుంది. అది వచ్చాక లిడ్ ఓపెన్ అయింది ఈ క్రమంలో మంటలు వచ్చాయి. వారి దగ్గర ఉన్న ఫైర్ కంట్రోల్ టూల్స్ వాడినా ప్రయోజనం లేకుండా పోయింది. మాకు సమాచారం ఇవ్వగానే ఇక్కడికి వచ్చాం. గౌలిగూడ వాటర్ ఫోర్స్, సెక్రెటరీయేట్ మల్టీ పర్పస్ ఫోర్స్ అందరూ వచ్చి మంటలను అదుపు చేశామని హైదరాబాద్ జిల్లా అగ్నిమాపక అధికారి వెంకన్న అన్నారు.




# నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తి చేయాలి

**కలెక్టర్లకు మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి దిశానిర్దేశం**

**గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష**

**జిల్లాలో గ్రూప్ 2 పరీక్ష ఏర్పాట్లు, ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే ఏర్పాట్లు వివరించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి.**

**సంగారెడ్డి,డిసెంబర్ 11 : తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం తదితరులతో కలిసి మంత్రి పొంగులేటి బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, సామాజిక, ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ కోసం చేపట్టిన ఇంటింటి సర్వే, హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీల పెంపు అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా, పూర్తి పారదర్శకంగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, దశల వారీగా అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. తొలివిడతగా ప్రస్తుతం రాష్ట్రంలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో వివరాలు నమోదు చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలలో సర్వే ప్రక్రియ కొనసాగుతున్నక్రమంలో స్థానికంగా ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా, సర్వేకు వినియోగిస్తున్న మొబైల్ యాప్ లో ఇంకనూ ఏవైనా మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉందా? అని ఆయా జిల్లాల కలెక్టర్లను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క దరఖాస్తుదారుడు మినహాయించబడకుండా ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరగాలని, 500 మంది దరఖాస్తుదారులకు ఒకరు చొప్పున సర్వేయర్ ను, ఐదుగురు సర్వేయర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించి మొబైల్ యాప్ వినియోగం, ప్రభుత్వ మార్గదర్శకాలపై పరిపూర్ణమైన అవగాహన కోసం జిల్లా, మండల స్థాయిలలో శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ నెల 13,14 తేదీలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 25 ఇళ్లను సందర్శించి సర్వే జరిపేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ, గడువులోపు పూర్తి చేయాలన్నారు. సర్వేకు వెళ్ళడానికి కనీసం ఒకరోజు ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, వారికి అవసరమైన సమాచారం అందించేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులో ఉంచాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా ఎక్కడికక్కడ ఇందిరమ్మ కమిటీలను సైతం సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎక్కడైనా కమిటీలు లేకపోతే తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అంది దిశగా కృషి చేయాలని అన్నారు. హాస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని, వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 3.17 లక్షల కుటుంబాలు దరఖాస్తులు చేసుకున్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు. తదనుగుణంగా ఇప్పటికే జిల్లాలో సర్వేయర్లను ఏర్పాటు చేసి కుటుంబాల వివరాలను సర్వే ద్వారా సేకరించడం జరుగుతున్నది అని వివరించారు. జిల్లాలోని మున్సిపాలిటీల లో ఒక వార్డులో ప్రయోగాత్మకంగా సర్వే కూడా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని వివిధ మున్సిపాలిటీ లలో గ్రేటర్ హైదరాబాద్ పరిధి పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో సర్వేయర్లను అదనంగా నియమించి, నిర్దిష్ట గడువులోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని, సర్వే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. కాగా, మొబైల్ యాప్ లో ఫోటోలను పీడీఎఫ్ మోడ్ లో అప్లోడ్ చేయడానికి కొంత ఎక్కువ సమయం పడుతున్నందున, దానిని జె.పీ.ఈ.జీ మోడ్ లో మార్చితే బాగుంటుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించగా, ఈ మేరకు మొబైల్ ఆప్ అప్లికేషన్లో మార్పులు చేయిస్తామని మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారు. గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల గురించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ, ఈసారి అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు.గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు. ప్రతి అభ్యర్థికి ఓఎంఆర్ షీట్ ప్రత్యేకంగా ఉన్నందున పరీక్ష హాల్ లో అభ్యర్థి రాకపోయినా అతని స్థానంలో ఓఎంఆర్ షీట్ ప్రశ్నాపత్రం అలాగే పెట్టాలని, ఒకరి ఓఎంఆర్ షీట్ మరొకరికి ఇవ్వడానికి వీలు లేదని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.పరీక్షా ఏర్పాట్లపై కలెక్టర్ క్రాంతి వల్లూరు వివరిస్తూ, ఈ నెల 15, 16 తేదీలలో జరిగే గ్రూప్ -2 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో మొత్తం 15,218 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నడుమ పకడ్బందీగా పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రక్రియ కూడా దాదాపుగా పూర్తయ్యిందని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సు లో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, అదనపు ఎస్పీ సంజీవ్ రావు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కొండాపూర్ ఫ్లైఓవర్, గచ్చిబౌలి రోడ్డు విస్తరణ నిధులు పెంపు

## రూ.446.13 కోట్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, డిసెంబర్11తెలుగు వెలుగు:**

హైదరాబాద్ నగరంలోని కొండాపూర్ వైపు నుంచి ఓఆర్ఆర్ వరకు ఆరు లేన్ల ఫ్లైవర్ (ఇరు వైపుల) నిర్మాణం, గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ నుంచి గ్యాస్ కంపెనీ గుండా గచ్చిబౌలి జంక్షన్ వరకు 120 అడుగుల మేర రోడ్డు విస్తరణ పనులకు గతంలో మంజూరు చేసిన రూ.435 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. రూ.11.13 కోట్ల మేర స్వల్పంగా పెంచి మొత్తం రూ.446.13 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ విజ్ఞప్తిని జాగ్రత్తగా పరిశీలించిన అనంతరమే గతంలో మంజూరు చేసిన నిధులను సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఆర్థిక శాఖ అనుమతితో ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు వివరించింది. ఈపీసీ (ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్మాణ పనులకు అవసరమైన తదుపరి చర్యలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తీసుకుంటారని వివరించింది. కాగా 'వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం' (ఎస్ఆర్‌డీపీ) కింద ఈ ఫ్లైఓవర్, రోడ్డు విస్తరణ పనులను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్మించనుంది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే మొదలుకానున్నాయి. ఈ నిర్మాణాలకు పూర్తయితే నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు మరింత తగ్గనున్నాయి.

# బండి సైలెన్సర్ మారిస్తే క్రిమినల్ కేసులు

## టూ వీలర్స్ కు వరంగల్ పోలీసుల హెచ్చరిక

**వరంగల్, డిసెంబర్11తెలుగు వెలుగు:**

ద్విచక్ర వాహనాలకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్ మారిస్తే%ం% చట్టరీత్యా నేరమే కాకుండా దాని నుంచి వచ్చే సౌండ్స్ తో పెద్ద ఎత్తున శబ్ధ కాలుష్యం, జనాలకు ఇబ్బంది కూడా కలుగుతోంది. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీసులు బైక్ సైలెన్సర్లు మార్చే బైకర్లపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ ఏడాది ఇప్పటికే వరంగల్ కమిషనరేట్ వ్యాప్తంగా వెయ్యికిపైగా సైలెన్సర్లు స్వాధీనం చేసుకోగా.. ఇకనుంచి బండి సైలెన్సర్ మారిస్తే సంబంధిత ఓనర్ల పై క్రిమినల్ కేసులు బుక్ చేసేందుకు రెడీ అవుతున్నారు. కేసుల బారిన పడకుండా యువత సైలెన్సర్ శబ్ధాలకు దూరంగా వరంగల్ పోలీసులు సూచిస్తున్నారు. బండ్లను స్టేటస్ సింబల్ గా భావిస్తున్న కొందరు స్టూడెంట్స్, యూత్ స్పోర్ట్స్ బైక్ లు, బుల్లెట్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఇక రోడ్లపై వెళ్లే సమయంలో తామే స్పెషల్ అట్రాక్షన్ గా కనిపించాలనే ఉద్దేశంతో బండ్లకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లు మార్చేస్తున్నారు. పెద్ద శబ్ధం వచ్చే సైలెన్సర్లను బింగించుకుంటున్నారు. ఇందుకు సైలెన్సర్లను బట్టి రూ.5 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. ఆ తరువాత పెద్ద సౌండ్స్ తో మెయిన్ రోడ్లపై పరుగులు తీస్తున్నారు. వాస్తవానికి ఇలా సైలెన్సర్ మార్చడం మోటార్ వెహికిల్ యాక్ట్ సెక్షన్ 183 ప్రకారం నేరం. దీంతోనే వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ఇటీవల సైలెన్సర్లపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఈ మేరకు వరంగల్ నగరంలోని హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ రైడ్స్ నిర్వహించారు. ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తంగా 1,142 సైలెన్సర్లు సీజ్ చేశారు. అందులో అత్యధికంగా హనుమకొండ స్టేషన్ పరిధిలో 470, కాజీపేట స్టేషన్ పరిధిలో 352, వరంగల్ స్టేషన్ పరిధిలో 320 సైలెన్సర్లను సీజ్ చేశారు. అనంతరం రోడ్డు రోలర్ల సహాయంతో ధ్వంసం చేశారు. మోటార్ వెహికిల్ యాక్ట్ సెక్షన్ 183 ప్రకారం సైలెన్సర్ మార్పు విషయాన్ని సీరియస్ గా తీసుకున్న పోలీసులు.. ఇకనుంచి పెద్ద సౌండ్స్ చేసే సైలెన్సర్లు అమర్చిన బైకులపై కఠిన చర్యలు చేపట్టేందుకు రెడీ అవుతున్నారు. ఈ మేరకు బండి ఓనర్లపై క్రిమినల్ నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. అంతేగాకుండా బండిని సీజ్ చేయడంతో పాటు మూడు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని స్పష్టం చేస్తున్నారు. పిల్లల బండ్లపై తల్లిదండ్రులు కూడా నిఘా పెట్టాలని, పిల్లలు సైలెన్సర్లు మార్చినా తల్లిదండ్రులు కూడా కౌన్సిలింగ్ ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

# మోహన్ బాబు దాడిలో గాయపడ్డ జర్నలిస్టుకు సర్జరీ పూర్తి

**హైదరాబాద్, డిసెంబర్11తెలుగు వెలుగు:**

టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు చేసిన దాడిలో గాయపడిన జర్నలిస్టుకు వైద్యులు సర్జరీ చేశారు. జర్నలిస్ట్ రంజిత్‌కు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో డాక్టర్లు సర్జరీ పూర్తి చేశారు. రెండు, మూడుచోట్ల ఫ్రాక్చర్ అయిన జైగోమాటిక్ ఎముకకు వైద్యులు సర్జరీ చేశారు. మరో మూడు, నాలుగు రోజులు ఆ జర్నలిస్టును అబ్జర్వేషన్‌లో ఉంచాలని వైద్యులు తెలిపారు. జర్నలిస్టుకు మెదడు, తలలో అంతర్గతంగా ఏమైనా డ్యామేజీ జరిగిందా అని ఆయన కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. భవిష్యత్తులో ఏమైనా సమస్య తలెత్తుతుందా అని టెన్షన్ పడుతున్నారని సమాచారం. న్యూస్ కవరేజ్ కోసం జల్‌పల్లిలోని మంచు మోహన్ బాబు నివాసానికి మంగళవారం సాయంత్రం వెళ్లిన సమయంలో మీడియా ప్రతినిధి రంజిత్‌పై నటుడు ఒక్కసారిగా దాడి చేయడం కలకలం రేపింది. నమస్తే అంటూ జర్నలిస్ట్ వద్దకు వచ్చిన మోహన్ బాబు ఒక్కసారిగా రంజిత్ చేతిలో ఉన్న న్యూస్ కవర్ చేస్తున్న మైకును లాక్కున్నారు. అంతటితో ఆగకుండా తీవ్ర ఆవేశంతో జర్నలిస్టు తలపై కొట్టడంతో అంతర్గతంగా గాయాలయ్యాయి. చికిత్స కోసం జర్నలిస్టును హాస్పిటల్ తరలించగా పరీక్షించిన డాక్టర్లు ఆయనకు జైగోమాటిక్ బోన్ ఫ్యాక్చర్ అయినట్టుగా నిర్ధారించారు. సర్జరీ సైతం చేయాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో బుధవారం నాడు డాక్టర్లు ఆ జర్నలిస్టుకు సర్జరీ చేసి బోన్ ఫ్రాక్చర్ సరిచేశారు. అయితే మూడు, నాలుగు రోజులు వైద్య పర్యవేక్షణలో ఉండాల్సి ఉంటుందని, కోలుకోవడానికి సమయం పడుతుందని డాక్టర్లు తెలిపారు. మీడియా ప్రతినిధిపై మోహన్ బాబు చేసిన దాడిని జర్నలిస్టు సంఘాలతో పాటు పలు సొసైటీలు, నేతలు సైతం తీవ్రంగా ఖండించారు. ప్రజల కోసం నిరంతరం వార్తలు చేరువ చేసే వారిపై దాడులకు దిగడం హేయమైన చర్య అని విమర్శిస్తున్నారు. జర్నలిస్టులకు మోహన్ బాబు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. వయసులో అంత పెద్ద వ్యక్తి, సుదీర్ఘమైన అనుభవం ఉన్న మోహన్ బాబు ఆవేశానికి లోనై జర్నలిస్టులతో దురుసుగా ప్రవర్తించి, దాడులు చేయడం సమంజసమేనా అని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై డిసెంబర్ 24 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులకు సూచించింది. మోహన్ బాబు దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ పై బుధవారం విచారించిన హైకోర్టు ఈ తీర్పు వెలువరించింది. మోహన్ బాబు ప్రస్తుతం గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారని తెలిసిందే. నిన్న జల్‌పల్లిలోని ఆయన ఫాం హౌస్ వద్ద జరిగిన ఘటనలో ఆయనకు కంటి కింద స్వల్ప గాయం కాగా, మరోవైపు హై బీపీతో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. రెండు రోజుల పాటు ఆస్పత్రిలో ఉండాలని, అబ్జర్వేషన్‌లో ఉంచామని వైద్యులు ప్రకటించారు. మంచు వివాదంలో మోహన్ బాబు, మంచు విష్ణు, మనోజ్‌లకు రాచకొండ పోలీసులు నోటీసులు జారీ చేశారు. సీపీ కార్యాలయంలో హాజరైన మనోజ్ శాంతిభద్రతల సమస్య సృష్టించబోనని రూ.1 లక్ష రూపాయలకు బాండ్ ఇచ్చారు. పోలీసుల ఎదుట తాను హాజరు కావాల్సిన అవసరం లేదని మంచు విష్ణు పేర్కొన్నారు.



# కలెక్టర్లతో ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశం

**విధులపై సలహాలు, సూచనలు**

**అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని హితవు**

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశాలు**

**అమరావతి,డిసెంబర్11 తెలుగు వెలుగు:**


ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని, సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమని, ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావని, నిరంతరం ప్రయత్నిస్తుంటేనే ఫలితాలు వస్తాయని అన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరిందని, మంత్రి లోకేష్ కృషితో గూగుల్ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని చంద్రబాబు అన్నారు. గూగుల్ ఎంవోయూతో విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.స్మార్ట్ వర్క్ కావాలిహార్డ్ వర్క్ ముఖ్యం కాదని.. స్మార్ట్ వర్క్ కావాలని.. ఓటే దేశాన్ని కాపాడుతుందని, ప్రజాస్వామ్యం లేకపోతే నియంతృత్వం వస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసక పాలన తర్వాత ఏపీలో పునర్నిర్మాణం జరుగుతోందని, ప్రభుత్వ విజన్ , డైరెక్షన్ కలెక్టర్‌లకు తెలియజేయడం ఈసమావేశం ముఖ్య ఉద్దేశమని అన్నారు. నాశనం జరిగాక దాన్నితిరిగి నిర్మించినప్పుడు, హార్డ్ వర్కు అవసరం అవుతుందన్నారు. క్రైసిస్‌లోనే అవకాశాలు ఉంటాయని.. దాన్ని తాను నమ్ముతానని.. ఎన్నికల కంటే ముందు తమకు ఓ అనుభవం ఉందని సీఎం అన్నారు. అయిదేళ్ళ తరువాత ఇండియాలో తప్పు చేసిన వారిని ఇంటికి పంపుతుందని, ఓటే ఈ దేశాన్ని కాపాడుతోందని, ప్రజాస్వామ్యంలో కరెప్షన్ జరగనప్పుడు నియంతలు పుడతారన్నారు.

**వైజాగ్‌లో గూగుల్ ఏర్పాటు..**

ఐటి మంత్రి లోకేష్ అమెరికా వెళ్లి గూగుల్ వారిని సంప్రదించడతో వారు వైజాగ్ రావడానికి ఒప్పుకున్నారని, ఇప్పుడు వారితో ఒప్పందం చేసుకున్నామని చంద్రబాబు తెలిపారు. గూగుల్ తో చేసుకున్న ఒప్పందం విశాఖలో ఎంతో అభివృద్ధికి కారణం అవుతుందన్నారు. విశాఖ మంచి సిటీ అని గుర్తించామని గూగుల్ వాళ్లు చెపుతున్నారన్నారు. విశాఖకు గూగుల్ వాళ్లు వస్తున్నారంటే అది ఓ గేమ్ చేంజర్ అవుతుందన్నారు. విశాఖలో డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ కనెక్టివిటీ వస్తే విశాఖ ఓ డీప్ టెక్ డెస్టినేషన్ అవుతుందన్నారు. ప్రజలు హార్డ్ వార్కు కాకుండా స్మార్ట్ వర్కు చేయాలని కొరుతున్నానని, ఆర్టీజీఎస్‌తో గూగుల్ ఓ ఒప్పందం చేశారని, ఆ ఒప్పందం ఎంతో మేలు చేస్తుందన్నారు. విశాఖ పట్నం ఏజెన్సీ ఏరియాలో గంజాయి ఎక్కడ ఉందనేది గ్రహించామని, గూగుల్ శాటిలైట్ ద్వారా గుర్తించి డ్రోన్లు పంపి నాశనం చేయగలుగుతామని, గూగుల్‌తో ఒప్పందం రాష్ట్రంలోని యువతకు గుడ్ న్యూస్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**ఒకటిన జీతాలు, పెన్షన్లు..**

గతంలో ఒకటో తారీఖున జీతాలు రాలేదని... ఇప్పుడు ఒకటో తారీఖునే జీతాలు, పెన్షన్‌లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో అనేక తప్పులు జరిగాయని, తనకు కోపం, కసి ఉందని.. అయితే తొందరపడకుండా ముందుకు వెళ్ళాలని అన్నారు. రాష్ట్రం బ్రాండ్ అయిదేళ్ళలో దెబ్బతిన్నదని.. నమ్మకం పోయిందని, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకువచ్చామని.. ఎవరయితే ల్యాండ్‌ను గ్రాబ్ చేసారో వారే దాన్ని



ఫ్రూ చేసుకోవాలని చంద్రబాబు అన్నారు.

**ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయి..**

ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయని, కేంద్రం ఇచ్చిన డబ్బులు డైవర్ట్ చేసారని.. వాటికి యూసి ఇచ్చి డబ్బులు తెస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏపీ రాజధాని అమరావతిని సెట్ చేశామని, కేంద్రం రూ. 15 వేల కోట్లు ఇచ్చిందని, బయటనుండి రూ. 16 వేల కోట్లు తెస్తున్నామని తెలిపారు. అమరావతికి రూ.31 వేల కోట్లు మొబలైజ్ చేశామని, ఫైనల్‌గా తోలిదశకు రూ.50 వేల కట్లు కావాలన్నారు. పెన్షన్‌ను 3 నెలలు పాటు క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని, దేశంలోనే ఎక్కు వ పెన్షన్‌లు ఇచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. రూ. 33 వేల కోట్ల పించన్లు ఇస్తున్నామని, దీపం 2 కింద 40 లక్షల మందికి సొమ్ములు చెల్లించామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట....**

అయిదేళ్లలో నాశనం అయిన రోడ్లు అన్ని పాత్ హోల్ ఫ్రీగా చేస్తున్నామని, రాష్ట్రంలో రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్టపడాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా దాని వెనుక గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌లు ఉన్నట్టు వెలుగులోకి వస్తోందన్నారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా కట్టడికి అంతా కలిసి పనిచేయాల్సిందేనని, జిల్లాల్లో ఈ మాఫియాను కూకటి వేళ్లను పెకిలించేయాలని కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. గతంలో భూముల్ని మాత్రమే కబ్జా చేసేవాళ్లు, ఇప్పుడు పోర్టులు, సెజ్‌లను కూడా కబ్జా చేసేస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమాలను అడ్డుకునేందుకే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అందుకే తీసుకువచ్చామన్నారు. 2047 విజన్ సాధన కోసమే రాష్ట్రంలో 20కి పైగా పాలసీలను తీసుకువచ్చామని, రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గ స్థాయిలోనూ ఈ విజన్ ప్లాన్ అమలు కావాలిన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అమరావతిని 31 వేల కోట్ల రూపాయల మేర నిధులతో నిర్మాణం చేపట్టబోతున్నామని, 2027కు పోలవరం పూర్తి చేసేందుకు గడువు నిర్దేశించుకుని ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు 16 వేల పైచిలుకు టీచర్ పోస్టుల భర్తీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# 16 నుంచి ధనుర్మాసం

**స్వామివారికి ప్రత్యేక సుప్రభాతం**

**తిరుపతి, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో ధనుర్మాసం కీలకమైంది. ఈ నెల 16 నుంచి ధర్మాసం ప్రారంభం కానున్నది. ఆ రోజు ఉదయం 6.57 గంటలకు ధనుర్మాస ఘడియలు మొదలవనున్నాయి. జనవరి 14 వరకు ధనుర్మాస ఘడియలు ముగుస్తాయి. ఈ క్రమంలో 17వ తేదీ నుంచి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహించనున్నారు. బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ తదితర ప్రసాదాలను నివేదిస్తారు. పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నది. 12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఆమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. వేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. ఈ సందర్భంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.



# ఉగ్రవాదుల కుట్ర భగ్నం

**శ్రీనగర్, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు ఉగ్రవాద కుట్రను భగ్నం చేశాయి. హంద్వారా-బారాముల్లా హైవేపై భద్రతా బలగాలు బుధశారం ఐఈడీని గుర్తించి నిర్వీర్యం చేశాయి. కుప్వారా జిల్లాలోని హంద్వారా ప్రాంతంలోని లాంగేట్ వద్ద హైవే వెంబడి అనుమానాస్పద బ్యాగ్‌ను పోలీసులు, ఆర్మీ సంయుక్త గస్తీ బృందం గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత డిస్పోజల్ టీం అక్కడికి చేరుకొని అనుమానాస్పద బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని.. ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని పేర్కొన్నారు. ఇంతకు ముందు డిసెంబర్ 9న శ్రీనగర్-బారాముల్లా జాతీయ రహదారిపై టీసీపీ పల్‌హల్లాన్ వద్ద అనుమానాస్పద బ్యాగ్ కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. విచారణ అనంతరం బ్యాగ్‌లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ (%×జుణ%) అమర్చినట్లు గుర్తించారు. భద్రతా బలగాలు ఐఈడీని స్వాధీనం చేసుకుని ఉగ్రవాదుల దుశ్చర్యను తిప్పికొట్టారు. అనంతరం అనుమానాస్పద వస్తువును సైన్యం ధ్వంసం చేసింది.



# సిరియా అంతర్యుద్ధంలో చిక్కుకున్న భారతీయులు

**క్షేమంగా తీసుకొచ్చిన దౌత్యవేత్తలు**

**న్యూఢిల్లీ, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

సిరియాలో నెలకొన్న అంతర్యుద్ధంలో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నడుం బిగించింది. సుమారు 75 మందిని సిరియాలోని కల్లోల ప్రాంతం నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. వారిలో 44 మంది జైరీన్ (ఇస్లామిక్ ఆధ్యాత్మిక యాత్రికులు) ఉన్నారని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఇప్పుడు భారతీయులు కనిపిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడ ఏ సంక్షోభం తలెత్తినా.. అక్కడ చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా స్వదేశానికి చేర్చేందుకు భారత ప్రభుత్వం 'ఆపరేషన్లు' చేపడుతోంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైనప్పుడు ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయ వైద్య విద్యార్థులు, ఇతరులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చేందుకు 'ఆపరేషన్ గంగా' చేపట్టిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు తాజాగా సిరియాలో నెలకొన్న అంతర్యుద్ధంలో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నడుం బిగించింది. సుమారు 75 మందిని సిరియాలోని కల్లోల ప్రాంతం నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. వారిలో 44 మంది జైరీన్ (ఇస్లామిక్ ఆధ్యాత్మిక యాత్రికులు) ఉన్నారని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. జమ్ము-కాశ్మీర్‌కు చెందిన ఈ 44 మంది సిరియాలోని ఇస్లాంలో షియా వర్గానికి చెందిన పవిత్ర స్థలాల్లో ఒకటైన 'సైదా జైనాబ్' వద్ద వీరంతా చిక్కుకున్నారు. సరిగ్గా అదే సమయంలో సిరియా రాజధానిని తిరుగుబాటు దళాలు హస్తగతం చేసుకోవడం, 24 ఏళ్ల పాటు అధ్యక్షుడిగా పనిచేసిన నియంత మహమ్మద్ అల్ బషీర్ దేశం విడిచి రష్యాకు పారిపోవడం జరిగాయి. పూర్తి అల్లకల్లోలంగా ఉన్న ఆ దేశం నుంచి తమను స్వదేశానికి పంపాలని అభ్యర్థించారు. వారితో పాటు వేర్వేరు కారణాలతో సిరియాలో ఉంటున్న భారతీయులు కూడా స్వదేశానికి తిరిగొచ్చే ప్రయత్నాల్లో భాగంగా అక్కడున్న భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించారు. దీంతో వారిని సిరియా రాజధాని డెమాస్కస్ నుంచి పొరుగుదేశం లెబనాన్ రాజధాని బీరుట్‌కు తరలించారు. బీరుట్ నుంచి భారత్‌లోని వివిధ నగరాలకు కమర్షియల్ ఎయిర్‌లైన్స్ సేవలు కొనసాగుతున్నాయి. వాటిలో తమ తమ స్వస్థలాలకు చేరుకునేలా దౌత్యాధికారులు సహకరించారు. అసలే దశాబ్దాలుగా సిరియా అంతర్గతంగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అత్యంత కిరాతక ఉగ్రవాద సంస్థగా పేరుమోసిన



"ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాఖ్ అండ్ సిరియా (%×ూ×ూ%)" పురుడు పోసుకున్నది కూడా ఈ దేశంలోనే. ఓవైపు నియంత అల్ బషీర్ పాలన, మరోవైపు "హయత్ తహ్రీర్ అల్-షాం" తిరుగుబాటుదారులు, ఇంకోవైపు %×ూ×ూ% ఉగ్రవాదులు.. ఇలా అన్ని రకాలుగా తీవ్రమైన హింస, నిర్బంధాన్ని ఎదుర్కొంటున్న ఆ దేశం నుంచి మిలియన్ల సంఖ్యలో శరణార్థులుగా యూరప్ సహా ప్రపంచంలోని వివిధ దేశాలకు వలసపోయారు. ప్రస్తుతం నియంత పాలన పోయి గతంలో తిరుగుబాటుదారుల పాలన రావడం "పెనం మీద నుంచి పొయ్యి"లో పడ్డట్టుగా మారిందని అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే పొరుగుదేశం తిరుగుబాటుదారుల చేతిలోకి వెళ్లడంతో గత ప్రభుత్వం దాచిపెట్టిన క్షిపణులు, ఇతర మారణాయుధాలను తమ దేశానికి వ్యతిరేకంగా ప్రయోగిస్తారన్న భయంతో ఇజ్రాయిల్ ఇప్పుడు సిరియాపై విరుచుకుపడింది. సైనిక స్థావరాలు, ఆయుధ భాండాగారాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్ దాడులు, ఎయిర్‌స్ట్రైక్స్ నిర్వహిస్తోంది. ఇలాంటి అత్యంత తీవ్ర సంక్షోభ పరిస్థితుల్లోనూ అక్కడ భారతీయులు కొందరు సంచరిస్తూ ఇరుక్కుపోయారు. వారిలో కొందరు ఇప్పటికే దౌత్య కార్యాలయాన్ని సంప్రదించడంతో దేశం దాటి బయటపడేందుకు సహాయం లభించింది. ఇంకా సహాయం అందుకోవాల్సినవారు ఉన్నారని భారత ప్రభుత్వం భావిస్తోంది. వారి కోసం సిరియా రాజధాని డెమాస్కస్‌లో ఉన్న భారత రాయబార కార్యాలయంలో ఒక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది.

# ఇరవై ఏళ్ల నుండి కొనసాగుతున్న అక్రమ సంబంధం

**మహిళను గొంతు నులిమి చంపేసిన వ్యక్తి**

**సత్తెనపల్లి, డిసెంబర్11తెలుగు వెలుగు:**

అనుమానంతో ప్రియురాలిని హత్య చేసి పోలీసులకు ప్రియుడు లొంగిపోయాడు. అసలు ఏం జరిగింది? 20 ఏండ్లు రిలేషన్‌లో ఉండి ఎందుకు ఆమెను చంపాడు? సత్తెనపల్లి రంగా కాలనీలో నివాసం ఉండే రమాదేవికి వివాహమైంది.. ఇద్దరు పిల్లలున్నారు. అయితే రాజుపాలెం మండలం కొత్తూరుకు చెందిన వెంకట్రావుతో రమాదేవికి వివాహేతర సంబంధం ఉంది. వెంకట్రావుకి వివాహమై ఇద్దరూ పిల్లలున్నారు. రమాదేవి, వెంకట్రావులకు పెళ్లై పిల్లలున్నా వీరిద్దరి మధ్య గుట్టు చప్పుడు కాకుండా వివాహేతర సంబంధం కొనసాగుతోంది. దాదాపు ఇరవై ఏళ్ల నుండి వీరిద్దరి మధ్య రిలేషన్ కొనసాగుతుంది. ఈ క్రమంలోనే రమాదేవి తన బంగారాన్ని వెంకట్రావు చేత బ్యాంక్‌లో తాకట్టు పెట్టించింది. అయితే ఇద్దరూ మధ్య ఎటువంటి పొరపొచ్చాలు లేకపోవడంతో అంతా సవ్యంగానే సాగుతోంది. అయితే ఈ మధ్య కాలంలో రమాదేవి సోదరి చనిపోవటం ఇద్దరి మధ్య తగువుకు కారణమైంది. రమాదేవి సోదరి రంగాకాలనీలోనే ఉంటుంది. పక్షవాతంతో మంచం పట్టిన రమాదేవి సోదరి ఈ మధ్య కాలంలో చనిపోయింది. అయితే రమాదేవి సోదరి భర్తతో చనువుగా ఉంటున్నట్లు పుకార్లు వచ్చాయి. అవి వెంకట్రావు దృష్టికి వెళ్లాయి. అయితే మొదట్లో వాటిని కొట్టి పారేసిన వెంకట్రావు.. తర్వాత జరిగిన ఘటనలతో అనుమానం పెంచుకున్నాడు. రమాదేవి తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించుకొని రమ్మని ఈ మధ్య కాలంలో తరుచూ చెబుతూ వస్తుంది. మరోవైపు మన మధ్య ఉన్న సంబంధాన్ని ఇక కొనసాగించవద్దని చెప్పింది. దీంతో వెంకట్రావు రమాదేవి ఉద్దేశపూర్వకంగానే తనను దూరం పెట్టే ప్రయత్నం చేస్తోందని భావించాడు.బంగారాన్ని విడిపించుకురావాలని పదే పదే అడగటంతో ఈ అనుమానం మరింత బలపడింది. ఈ విషయాన్నే సాకుగా తీసుకున్న వెంకట్రావు రాజుపాలెం రావాలని రమాదేవికి చెప్పాడు. రమాదేవి రాజుపాలెం వచ్చిన తర్వాత ఇద్దరూ కలిసి అచ్చంపేట రోడ్డులోని గండ్లూరు అడ్డరోడ్డులో ఉన్న పొలాల వద్దకు చేరుకున్నారు. మద్యం సేవిస్తూ వెంకట్రావు రమాదేవికి నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు. అయితే ఆమె మాత్రం బంగారాన్ని విడిపించి ఇక నుండి దూరంగా ఉండాలనే పట్టుబట్టింది. దీంతో కోపాన్ని అణుచుకోలేని వెంకట్రావు ఆమె గొంతు నులిమి చంపేశాడు. ఆ తర్వాత వెంకట్రావు వెళ్లి పోలీసులకు లొంగిపోయాడు. మరోవైపు రమాదేవి ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులకు రమాదేవి మృతదేహం ఉన్న చోటు గురించి తెలిసింది. వెంకట్రావు తానే చంపానని చెప్పడంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మహాత్మా జ్యోతి రావు ఫుల్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు అందుకున్న శ్రీరామోజు శివ కుమార్

**తెలుగు వెలుగు ప్రతినిధి**



భారతీయ దళిత్ సాహిత్య అకాడెమీ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన మహాత్మా జ్యోతి రావు ఫుల్ నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు తెలంగాణ రాష్ట్రం నుండి చెలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన శ్రీరామోజు శివ కుమార్ అందుకున్నారు. శివ కుమార్ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి సమాజానికి తన వంతు సేవలందించాలనే ఉదేశంతో 20 ఏళ్లుగా ప్రజా సమస్యకై పోరాడుతూ బీసీ, ఎస్సీ , ఎస్టీ, మైనారిటీ వర్గాల పురోగతికి పాటుపడుతు వచ్చారు. విద్యార్థి నాయకుడిగా ప్రారంభించి అనేక సమస్యలను ప్రశ్నిస్తూ పోరాడుతూ సామాజిక కార్యక్రమాలు చేస్తూ, తను ఒక ప్రైవేట్ కంపెనీ లో పనిచేస్తూ నెలవారి జీతంతో పేదవారు కష్టం వచ్చిన సమయంలో అనిరకాలుగా సహాయం చేస్తూ ముందుకు వెళున్న సమాజిక కార్యకర్తగా కొనసాగారు. ఈ మేరకు ఆయన సేవలను గుర్తించి భారతీయ దళిత్ సాహిత్య అక్కడేమి న్యూఢిల్లీ వారు మహాత్మా జ్యోతి రావు ఫూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు తెలంగాణ రాష్ట్రము నుంచి అవార్డ్ ఆదజేశారు.ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డ్ అదజేసిన భారతీయ దళిత్ సాహిత్య అకాడెమీ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సుమనక్షార్ కి, సౌత్ ఇండియా ఆర్గనిసింగ్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మనుకి, ఇన్ని సంవత్సరాలుగా నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# జగద్గిరిగుట్ట డివిజన్ లో గ్రంథాలయం నిర్మించాలి:

**ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్.**

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి..**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జగద్గిరిగుట్ట ప్రాంతంలో గ్రంథాలయం నిర్మించాలని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ని బుధవారం నాడు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట లో గ్రంథాలయం లేక ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జగద్గిరి గుట్ట డివిజన్ లో బడుగు బలహీన వర్గాల వారు పేదలు అధికంగా ఉన్నారని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గ్రంథాలయం తప్పక ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.



# అసద్ పతనం వెనుక అమెరికా దొంగ బుద్ధి!

తెలుగు వెలుగు ప్రతినిధి

పశ్చిమాసియా దేశం సిరియాలో తలెత్తిన పరిణామాలు ప్రపంచాన్ని దిగ్భ్రాం÷-రతికి గురి చేస్తున్నాయి. చమురు సంపన్నమైన ఈ ప్రాంతంలో రష్యా, ఇరాన్ పలుకుబడిని దెబ్బతీసి, తన ఆధిపత్యానికి ఎదురు లేకుండా చూసుకోవాలన్న అమెరికా పన్నాగంలో భాగమే సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌పై తిరుగుబాటు. గతంలో కూడా అరబ్ ప్రపంచంలో అంతర్యుద్ధాలను అమెరికా ఎలా ప్రోత్స హించిందో తెలియంది కాదు. సిరియాలో అసద్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు గత దశాబ్దన్నర కాలంగా అమెరికా కుట్రలు పన్నుతూనే ఉంది. ఉగ్రవాదంపై పోరాడుతున్నట్లు బయటకు కనిపిస్తూ అమెరికా, పశ్చిమ దేశాల దొంగ బుద్ధి సిరియాలో మరోసారి బయటపడింది. అసద్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు అల్‌ఖైదా మూలాలున్న జిహాదిస్టు గ్రూపులకు పశ్చిమ దేశాలు అధునాతన ఆయుధాలు, డబ్బు ఇచ్చి ఎలా ఎగదోసిందీ అందరికీ తెలుసు. సిరియాలో అసద్ పతనం వెనుక ప్రాంతీయ, అంతర్జాతీయ శక్తుల పాత్ర తక్కువేమీ లేదు. ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించిన హయత్ తెహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) అధినేత అబూ అహ్మద్ అల్ జొలాని అమెరికా కస్టడీలో అయిదేళ్లు ఉండి 2011లో సిరియాలో తలెత్తిన తిరుగుబాటుకు ముందు విడుదలయ్యాడు. ఆ తిరుగుబాటును లేవనెత్తడంలో జొలానీ పాత్ర ఉంది. హెచ్‌టిఎఎస్, ఫ్రీ సిరియన్ ఆర్మీ, స్థానిక తీవ్రవాద గ్రూపులను అన్నిటినీ కలుపుకుని సిరియన్ నేషనల్ అలయెన్స్ పేరుతో కూటమి ఏర్పాటు చేసి అసద్ ప్రభుత్వాన్ని కూల్చడమే ఏకైక ఎజెండాగా సిరియాలో అలజడి సృష్టించాడు. పదకొం డు రోజుల క్రితం ఇడ్లిబ్‌లో మొదలైన తిరుగుబాటు అలెప్పో, హామ్ పట్టణాలను ఒక్కొక్క దానిని వశపరచుకుంటూ రాజధాని డమాస్కస్‌ను శనివారం రాత్రి ముట్టడించడంతో పారాకాష్టకు చేరింది. పరిస్థితి తీవ్రతను గమనించిన అధ్యక్షుడు అసద్ హింసను నివారించేందుకు శాంతియుతంగా అధికా ర బదలాయింపునకు వీలుగా దేశం వీడి కుటుంబంతో సహా రష్యాకు వెళ్లిపోయారు. సిరియా ప్రధాని జలీల్ అధికార మార్పిడిలో తిరుగుబాటు దారులకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రక టించడంతో రాజ్యాధికారం ఇప్పుడు జిహాదిస్టుల చేతుల్లోకి వచ్చింది. సిరియాపై ఆధిపత్యం కోసం విభిన్న గ్రూపుల మధ్య విభేదాలు ఎటువంటి మలుపు తీసుకుంటాయో చెప్పలేం. ఇంతలోనే సిరియాకు చెందిన గొలాన్ హైట్స్ భూభాగాన్ని ఆక్రమించుకోవడానికి ఇజ్రాయిల్ భీకర దాడులు ప్రారంభించింది. 1967లో యుద్ధం తరువాత కుదిరిన ఒప్పందం ప్రకారం ఏర్పాటైన గొలాన్ హైట్స్ బఫర్ జోన్‌లోకి ఇజ్రాయిల్ చొరబడడంపై అరబ్ లీగ్ దేశాలు ఆందోళన




# ప్రతి సంక్షోభంలోనూ అవకాశాలు

## ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామ రక్ష : నారా చంద్రబాబునాయుడు

అమరావతి, డిసెంబర్11 తెలుగు వెలుగు:


ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని, సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమని, ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావని, నిరంతరం ప్రయత్నిస్తుంటేనే ఫలితాలు వస్తాయని అన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరిందని, మంత్రి లోకేష్ కృషితో గూగుల్ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని చంద్రబాబు అన్నారు. గూగుల్ ఎంవోయూతో విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.



# పార్లమెంట్‌లో వినూత్న రీతిలో నిరసనలు

న్యూఢిల్లీ, డిసెంబర్11 తెలుగు వెలుగు:

అమెరికా బిలియనీర్ జార్జ్ సోరోస్‌తో కాంగ్రెస్‌కు సంబంధాలు, అదానీ అవినీతి అంశాలు పార్లమెంట్‌ను కుదిపేస్తున్నాయి. సోరోస్ అంశంపై కాంగ్రెస్‌ను అధికార పార్టీ ఎంపీలు ప్రశ్నిస్తుండగా.. అదానీ వ్యవహారంపై బీజేపీని విపక్ష కూటమి ఎంపీలు నిలదీస్తున్నారు. దీంతో సమావేశాలు అట్టుడుకుతున్నాయి. అదానీ అంశంపై కాంగ్రెస్ ఎంపీలు బుధవారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పార్లమెంట్ ఆవరణలో గులాబీలు, జాతీయ జెండాలను అందించారు. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా ఇండియా కూటమి ఎంపీలంతా పార్లమెంట్ ఆవరణలో నిల్చొని.. సమావేశాలకు హాజరైన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులకు వీటిని అందించారు. అదే సమయంలో వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కూడా రాహుల్ గులాబీని, జాతీయజెండాను ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.



# పాలక పార్టీల పాపమే పోర్టు కబ్జాలు..

తెలుగు వెలుగు ప్రతినిధి

కొన్ని రోజులుగా కాకినాడ సీ పోర్టు, కాకినాడ సెజ్ లోని వాటాలను వైసిపి ప్రభుత్వ హయాంలో బలవంతంగా లాక్కోవటం, రేషన్ బియ్యం అక్రమ రవాణా, అదానీ సోలార్ విద్యుత్ ముడుపుల వ్యవహారం రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. పాలక పార్టీలు వివిధ పేర్లు, ఒప్పందాలు, బదిలీలు, సంక్షేమం పేరుతో సంపదను, ప్రజల ఆస్తులను ఎలా కొల్లగొడుతున్నాయో, అధికారాన్ని అడ్డం పెట్టుకుని తమ బినామీలకు, అప్పులకు, క్రోనీలకు ఆస్తులను ఎలా కట్టబెడుతున్నాయో, పేదల రేషన్ బియ్యాన్ని సైతం ఎలా బొక్కేస్తున్నాయో ప్రజలకు తేటతెల్లం చేస్తున్నాయి. కాకినాడ సీ పోర్టు, కాకినాడ సెజ్ మాదిరిగానే రాష్ట్రంలోని గంగవరం, కృష్ణపట్నం పోర్టులను అదానీ తన వశం చేసుకున్నారు. అదానీ అక్రమాలపై విచారణ జరుపుతామని రాష్ట్ర ప్రభుత్వం మాట వరుసకు కూడా అనడం లేదు. అదానీ సోలార్ విద్యుత్ ముడుపులపై కూడా నోరు విప్పటం లేదు. ఎందుకని? ÷ాకినాడ సీ పోర్టు ప్రైవేట్ లిమిటెడ్ (కె.ఎస్.పి.ఎల్)ను, కాకినాడ సెజ్‌లో ఉన్న వాటాలను వైసిపి ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి అండతో వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి, వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో సంస్థ యజమాని శరత్ చంద్రారెడ్డి భయపెట్టి బలవంతంగా బదలాయింపు చేసుకున్నారని వాటి యజమాని కర్నాటి వెంకటేశ్వర రావు సిబిఐకి ఫిర్యాదు చేశారు. కాకినాడ సీ పోర్టు లోని రూ.2500 కోట్ల విలువగల వాటాలకు రూ.494 కోట్లు, కాకినాడ సెజ్‌లో వున్న రూ.1109 కోట్లు విలువ చేసే వాటాలకు కేవలం రూ.12 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. భయపెట్టి సంతకాలు చేయించుకొని ఆస్తులను బదలాయించుకున్నారని తెలిపారు. ఇప్పుడు ఈ అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించి విచారణ చేపట్టింది. అయితే ఇక్కడ కొన్ని విషయాలను పరిశీలిస్తేనే.. ఈ దోపిడీకి మూలం, బలవంతపు బదలాయింపులు, ఏ పార్టీ ఏమేం చేసింది, ప్రజల సంపదను యథేచ్ఛగా అభివృద్ధి పేర ఎలా కొల్లగొడుతున్నారో అర్థమౌతుంది. కాకినాడ సీ పోర్టును 1997లో రాష్ట్ర ప్రభుత్వం రూ.350 కోట్లతో తన సొంత నిధులతో నిర్మించింది. ఆ తరువాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగానే కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి 22 శాతం స్థూల రాబడిలో వాటాకి పరిమితమై ఒప్పందం చేసుకొని కారుచౌకగా 1999లో ఈ పోర్టును కార్నాటి వెంకటేశ్వరరావుకి ధారాదత్తం చేశారు. అప్పుడు ఆయన టిడిపికి చెందిన వ్యక్తిగా ప్రచారం జరిగింది. వాస్తవంగా అవినీతికి, ప్రజల ఆస్తుల లూటీకి ఇక్కడే బీజం పడింది. ఈ పోర్టును ప్రైవేటీకరించటాన్ని నాటి యాంకరేజ్ పోర్టు కార్మికులు తీవ్ర ఉద్యమం చేపట్టారు. ప్రైవేటీకరణ చర్యల వల్ల ఉపాధి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో యాంకరేజ్ పోర్టు నిర్వహిస్తున్న కార్గో హ్యాండ్లింగ్ సరుకులను ప్రైవేట్‌పరం చేసిన కాకినాడ సీ పోర్టులో ఎగుమతి చేయరని ఒప్పందం చేశారు. ఆ సరుకులు మినహా కొత్త కార్గోకి మాత్రమే పరిమితం అవుతుందని హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ హామీని అధికారంలో ఉన్న పార్టీల అండతో ఉల్లంఘించి చివరికి కేవలం బియ్యం ఎగుమతికే యాంకరేజ్ పోర్టును పరిమితం చేసి వేలాది మంది ఉపాధిని దెబ్బతీశారు.వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత కాకినాడ సీ పోర్టును కర్నాటి వెంకటేశ్వరావు నుండి బలవంతంగా వైసిపి రాజకీయ, పెట్టుబడిదారీ ముఠా గుంజుకుంది. ఇక్కడ మరో విషయాన్ని కూడా అర్థం చేసుకోవాలి. అభివృద్ధి, పారిశ్రామికీకరణ, ఉపాధి పేర కాకినాడ సెజ్‌ను, దీనికి అనుబంధంగా మరో ఎస్ఇజెడ్ పోర్టు నిర్మాణాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. ఇందుకు 10,500 ఎకరాల భూములను రైతుల నుండి బలవంతపు సేకరణకు తెరలేపారు. ప్రజలు ఈ భూ దోపిడిని తీవ్రంగా ప్రతిఘటించారు. 2014 ఎన్నికల్లో సెజ్‌కి భూములు తీసుకోబోమని చంద్రబాబు నాయుడు ప్రజలకు వాగ్దానం చేసినా తీరా గెలిచాక వారి ప్రభుత్వం బలవంతపు భూసేకరణను పాల్పడింది. 2019 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జగన్ మోహన్ రెడ్డి కూడా చంద్రబాబు మాదిరిగా మాట ఇచ్చి రైతులను మోసం చేశారు. చివరకు జరిగిందేమిటి? కాకినాడ సెజ్ భూమి మొత్తం 10,500 ఎకరాలు కర్నాటి వెంకటేశ్వరావు, జిఎంఆర్‌కి కట్టబెట్టారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు రైతుల భూములను అప్పనంగా పంచేసుకున్నారు. ఆ తరువాత వైసిపి అధికారంలోకి వచ్చాక జిఎంఆర్ 51.26 శాతం వాటాను అరబిందో యాజమాన్యం కొనుగోలు చేసింది. దీంతో కాకినాడ ఎస్ఇజెడ్ పోర్టు కూడా అరబిందో పరమైంది. దీని వెనుక గూడా పెద్ద అవినీతి కథ నడిచినట్లు తెలుస్తోంది. విశాఖ ఎయిర్ పోర్టును మూసేసి భోగాపురంలో కొత్తగా అంతర్జాతీయ ఎయిర్ పోర్టును పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో నిర్మించాలని చంద్రబాబు నాయుడు 2014లో ముందుకు తీసుకొచ్చారు. 5040 ఎకరాల భూసేకరణకు పాల్పడ్డారు. ఆ తరువాత 2700 ఎకరాలకు పరిమితం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ పోర్టు నిర్మాణం అప్పగిస్తే అత్యధిక ఆదాయ షేర్ ఇచ్చేలా ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) ముందుకొచ్చింది. ఇది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. 2017లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోర్టు టెండర్లలో మొదటి స్థానంలో నిలిచింది. కానీ చంద్రబాబు ఎఎఐ టెండర్‌ను తిరస్కరించడమేగాక రద్దు చేసి ఆ తరువాత 2019లో జి.ఎం.ఆర్ కి కట్టబెట్టారు. దీనిని ఆనాడు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యతిరేకించి రద్దు చేస్తామని 2019 ఎన్నికల్లో వాగ్దానం చేశారు.గెలిచిన తరువాత చేసిందేంటి?జి.ఎం.ఆర్ సంస్థకు భోగాపురం ఎయిర్ పోర్ట్‌ను కట్టబెడుతూ 2020 జూన్‌లో ఒప్పందం చేశారు. ఆ తరువాత జిఎంఆర్ సంస్థ కాకినాడ సెజ్‌లో ఉన్న 51 శాతం వాటాను రూ.2610 కోట్లకు అరబిందో సంస్థకు అమ్మేసింది. ఈ సొమ్మును 2021లో రూ.1600 కోట్లు, ఆ తరువాత రెండు లేదా మూడేళ్లలో మిగిలిన సొమ్ము అరబిందో సంస్థ చెల్లిస్తుందని తెలిపారు. ఇదంతా పెద్ద గూడు పుఠాణి.భోగాపురం ఎయిర్ పోర్ట్, కాకినాడ సెజ్ వాటా క్విడ్ ప్రో కో (నీకు అంత నాకు ఇంత)లా వుంది. ఈ వ్యవహారంపై చంద్రబాబు నాయుడు నోరు విప్పటంలేదు. ఎందుకంటే జి.ఎం.ఆర్ సంస్థ బిజెపి కి, టిడిపి కి అత్యంత సన్నిహితమైనది కాబట్టి. ఇక దేశంలోని ప్రైవేట్ పోర్టుల్లో అదానీ ముంద్రా పోర్టు తరువాత ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అతి పెద్దవి గంగవరం, కృష్ణపట్నం పోర్టులు. ఈ రెండిటినీ కాకినాడ సీ పోర్టు కంటే దారుణంగా 2021లో అదానీ కబ్జా చేశారు. ఈ అడ్డగోలు దోపిడీపై టిడిపి కూటమి ప్రభుత్వం నోరు మెదపటం లేదు. ఎందుకంటే మోడీతో అదానీకి ఉన్న సాన్నిహిత్యం అనేది బహిరంగ రహస్యం.. టిడిపి కి కూడా అదానీ మంచి మిత్రుడు. అందుకే అదానీ సోలార్ విద్యుత్ ముడుపుల పైనా స్పందించడంలేదనే విమర్శలు ఉన్నాయి.గంగవరం పోర్టు రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పిపిపి విధానంలో చంద్రబాబు ప్రభుత్వం 2003లో ముందుకు తీసుకొచ్చిన పోర్టు. వాస్తవంగా ఈ పోర్టును విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కి అనుబంధంగా సమీకృత పోర్టుగా విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్ నిర్మాణంలోనే ఒక భాగం. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ గంగవరం పోర్టు నిర్మాణానికి ముందుకొచ్చినా ఆనాడు చంద్రబాబు తిరస్క రించారు. విశాఖ పోర్టు ట్రస్ట్ కూడా గంగవరంలో శాటిలైట్ పోర్టును నిర్మిస్తానని ప్రతిపాదించినా అంగీకరించలేదు. చివరికి డివిఎస్ రాజుకి పిపిపి కింద 30 ఏళ్ల ప్రాతిపదికన గంగవరం పోర్టును అప్పగించారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం 1000 ఎకరాల భూమి కేటాయించింది. ఆ తరువాత టిడిపి, బిజెపి ఏకమై స్టీల్‌ఎ÷-లాంట్‌పై ఒత్తిడి తెచ్చి మరో 2000 ఎకరాలు 2003లో డివిఎస్ రాజుకి కట్టబెట్టారు. ఆ సందర్భంగా కూడా గంగవరం పోర్టులో సొంత బెర్త్‌లను నిర్మించుకుంటామని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ప్రతిపాదించినా చంద్రబాబు నాయుడు ససేమిరా అంగీకరించ లేదు. పోర్టుకి భూమి ఇచ్చినందుకు పోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి 10.4 శాతం వాటాగా చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఆ తరువాత డివిఎస్ రాజు తన 89.6 శాతం వాటాలోని 31.5 శాతాన్ని అమెరికా వార్‌బర్గ్ పింకస్ అనే ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థకి అమ్మేశారు. అదానీ సంస్థ మొదట 2021లో అమెరికా ఈక్విటీ సంస్థ వాటాను కొనేసింది. ఆ తరువాత అదానీ (కాకినాడ సీ పోర్ట్ యజమాని కర్నాటి వెంకటేశ్వరావును భయపెట్టినట్లే) కేంద్ర బిజెపి నాయకత్వాన్ని రంగంలోకి దింపి ఆగమేఘాల మీద డివిఎస్ రాజు వాటా 58.1 శాతాన్ని దౌర్జన్యంగా బదలాయింపు చేసుకు న్నారు. 2015 నాటికే గంగవరం పోర్టు విలువ రూ.13 వేల కోట్లుగా లెక్కగట్టారు. కానీ 2021లో కేవ లం షేర్ ధరను ఏక పక్షంగా రూ.120గా లెక్క గట్టి రూ.6200 కోట్లకు ఒప్పందం కుదిరినట్లు ప్రకటిం చారు. ఆ సొమ్ము కూడా పూర్తిగా ఇవ్వకుండా అదానీ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో 4.8 కోట్ల షేర్లను (షేర్ ధర రూ.754 చొప్పున) అంటగట్టారు. ఆ తరువాత వైసిపి ని మచ్చిక చేసుకొని రాష్ట్ర ప్రభు త్వ 10.4 శాతం వాటాను ఎటువంటి బహిరంగ టెండర్లు లేకుండానే అక్రమ పద్ధతిలో రూ.645 కోట్లకు కొనుగోలు చేశారు. దీంతో మొత్తం గంగవరం పోర్టు అదానీ పరమైంది. ఈ ఆక్రమణపై ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ఏమాత్రం స్పందించటం లేదు. కనీసం రాష్ట్ర ప్రభుత్వ వాటా అక్రమ బదలాయింపుపై విచారణ జరిపిస్తామని కూడా అనడంలేదు.మరో పోర్టు కృష్ణపట్నం. ఈ పోర్టు కూడా 2003లో బిల్ట్-ఆపరేట్-షేర్-ట్రాన్స్‌ఫర్ (బిఓ ఎస్‌టి) ప్రాతిపదికన 30 ఏళ్ళపాటు నిర్వహించు కునేలా నవయుగ గ్రూప్ సంస్థకి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇచ్చింది. గంగవరం పోర్టు లాగే ఈ పోర్టును కూడా నరేంద్ర మోడీ అండతో 2020లో అదానీ సొంతం చేసుకున్నారు. మొదట 75 శాతం వాటాను రూ.13,000 కోట్లకు ఒప్పందం చేసుకొని ఆ తరువాత 13 శాతం తగ్గించి రూ.12,000 కోట్లకు పరిమితం చేశారు. 2021లో 'విశ్వ సముద్ర' పేర ఉన్న 25 శాతాన్ని కూడా రూ.2800 కోట్లు చెల్లించి కృష్ణపట్నం పోర్టును అదానీ పూర్తిగా తన వశం చేసుకున్నారు. ఇప్పుడు దేశంలో పోర్టుల ద్వారా జరిగే ఎగుమతులు, దిగుమతుల్లో 35 శాతానికి అదానీ ఎదిగాడు. ఇదంతా కేంద్ర బిజెపి అండ లేకుండా అదానీ చేస్తున్నాడా అనేది ప్రజలే అర్థం చేసుకోవాలి.



# అధికారులకు డిప్యూటీ సీఎం స్ట్రాంగ్ వార్నింగ్

అమరావతి,డిసెంబర్11 తెలుగు వెలుగు:

అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బుధవారం జరిగిన ఏపీ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ స్మగ్లింగ్‌పై విజిలెన్స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆఖరికి పెట్రోల్‌లో కూడా కల్తీ పెరిగిపోతోందని, స్వయానా మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి సీజ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఇలాంటి కల్తీలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను స్ట్రీమ్ లైన్ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇన్నేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 10 లక్షల కోట్ల అప్పులు పాలైందని, అధికారులకు కనీసం జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు నాయుడు డైనమిక్ లీడర్ షిప్‌లో ఏపీలో సుస్థిర పాలనను అందిచేందుకు అంతా సహకారం అందించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.




# వరంగల్ అడవుల్లోకి పెద్దపులి

## అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు

వరంగల్, డిసెంబర్11 తెలుగు వెలుగు:

చుట్టూరా పచ్చదనం, ఎత్తైన గుట్టలు, ఎన్నో వృక్షజాతులు, మరెన్నో వన్యప్రాణులు మరోవైపు గోదావరి పరవళ్లు ప్రకృతి రమణీయతతో ఉమ్మడి వరంగల్ అభయారణ్యం అందరినీ ఆకట్టుకుంటుంది. ఏటూరునాగారం, పాకాల అరణ్యం ఒకప్పుడు పెద్ద పులులకు ఆవాసం. ఇప్పుడు మరోసారి దాని అలికిడి కనిపించింది. ఓరుగల్లు అటవీ ప్రాంతంలో ఆహారానికి సరిపడా వన్యప్రాణులు, తాగునీరు, సేద తీరేందుకు అనువైన అటవీ ప్రాంతం పెద్ద పులులను సాదరంగా ఆహ్వానించింది. మహారాష్ట్రల్లోని తాడోబా, ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి టైగర్ రిజర్వుల్లో పులుల సంఖ్య ఎక్కువైంది. అక్కడ ఆహార కొరత ఉండడంతో గోదావరి, ప్రాణహిత తీర ప్రాంతాలు దాటి మనవైపు వస్తున్నాయని అటవీ అధికారులు తెలిపారు. ఇక్కడి అడవుల్లో శాకాహార జంతువులు అధికంగా ఉండడం, పచ్చదనం ఎక్కువ ఉండడంతో కలిసివస్తోంది. ఛత్తీస్‌గఢ్ కీకారణ్యం నుంచి పెద్దపులి వరంగల్‌లోకి ప్రవేశించింది. ములుగు జిల్లా వెంకటాపురం మండరం చెలిమల, డోలి అభయారణ్యం మీదుగా కొత్తుగుంపు, బోదాపురం అటవీ మార్గంలో గోదావరి తీర ప్రాంతంలోకి చేరుకున్నట్లు అటవీశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఇక్కడి పాదముద్రల ఆనవాళ్ల ఆధారంగా ఆ మార్గమే రాకకు సులువైందని నిర్ధారించారు. బోదాపురం సమీప పెద్దలంక భూముల్లో సాగు చేస్తున్న పుచ్చపంటల గుండా దాదాపు ఐదుకు పైగా చిన్నపాటి పాయలు దాటి గోదావరి ప్రవాహం వైపు వెళ్లింది. ఆ నదిని సైతం దాటినట్లు ఆవలి ప్రాంతమైన మంగపేట మండలం చుంచుపల్లి, రాజుపేట ప్రాంతాల్లో పెద్దపులి పాదముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఈ ప్రాంతంలో సంచరిస్తుంది మగ పులిగా అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. పాదముద్రల ఆనవాళ్లు పరిశీలించిన వారు పులికి 6ఏళ్ల వయస్సు పైబడి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. కొత్త ఆవాసం, ఆహారం, తోడు కోసం పులి ప్రతిరోజు 40 నుంచి 60కి.మీ ప్రయానిస్తుందని తెలిపారు. పెద్దపులి సంచరిస్తున్నందున తీర ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎఫ్ఆర్‌వో చంద్రమౌళి తెలిపారు. వెంకటాపురం అటవీ క్షేత్రం పరిధిలోని యంత్రాంగంతో నాలుగు బృందాలను ఏర్పాటు చేసి ఏ మార్గంలో వెళ్లిందో గుర్తించే ప్రక్రియను చేపట్టినట్లు వివరించారు. పులికి ఎలాంటి హాని తలపెట్టకుండా వేటగాళ్లపై నిఘా ఉంచుతామన్న ఆయన కెమెరా ట్రాప్స్ ఏర్పాటుకు ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు.



# ఏపీ నూతన పర్యాటక పాలసీ 2024-29 రిలీజ్

**అమరావతి, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పర్యాటక పాలసీ 2024 - 29 జీవో (ఎం.ఎస్. నంబర్ 17) ను బుధవారం ప్రభుత్వం విడుదల చేసింది. 2025, మార్చి 31తో పాత టూరిజం పాలసీ ముగియనుడటంతో నూతన పర్యాటక పాలసీని సర్కార్ రూపొందించింది. స్వర్ణాంధ్ర టూరిజం పాలసీ -2029లో పలు ముఖ్యాంశాలను పొందుపర్చారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పనతో రాష్ట్ర పర్యాటకానికి ఊతం లభించనుంది. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధికి ప్రోత్సాహం, ఉద్యోగాల కల్పన, సాంస్కృతిక మార్పిడి సులభతరం చేసేలా పాలసీ రూపకల్పన చేశారు. రాష్ట్ర గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ (జీవీఏ)లో పర్యాటక రంగం వాటా 4.6 శాతం నుంచి 8 శాతానికి పెంచడంతో.. 20 శాతం పైబడి జీవీఏను కంట్రిబ్యూట్ చేయాలన్నది సర్కార్ యోచన. పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలను 12 శాతం నుంచి 15 శాతానికి పెంపొందించాలని నిర్ణయించారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడం, విదేశీ పర్యాటకుల రాకలో టాప్ 10 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని చేర్చేలా పర్యాటక పాలసీని రూపొందించారు. పర్యాటకుడు పెట్టే ఖర్చును (సగటు వ్యయం) రూ.1700 నుంచి రూ.25000 కు పెంచారు. ఏదైనా పర్యాటక ప్రాంతంలో పర్యాటకులు 1 నుంచి 5 రోజులు ఉండేలా మౌలిక వసతులను కల్పించేలా ఏర్పాట్లు చేయనున్నారు. రాష్ట్రంలో పర్యాటకులకు వసతి సామర్థ్యం పెంచే ప్రక్రియలో భాగంగా హోటళ్లలో గదుల సంఖ్యను 3,500 నుంచి 10,000కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ విధానంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, స్థానిక పర్యాటకాన్ని, జనసమూహాలను బలోపేతం చేసేందుకు కృషి చేయనున్నారు. దీర్ఘకాలిక పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. సుస్థిరమైన పర్యాటకాభివృద్ధికి బాటలు వేస్తూ.. పర్యాటక రంగంలో ఉండే వారికి శిక్షణ ఇచ్చి.. వారిలో నైపుణ్యాలు పెంపొందేలా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోనున్నారు. పర్యాటక ప్రాంతాల్లో అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన.. ప్రపంచ స్థాయి అనుభవాలను పర్యాటకులకు అందించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్ది అగ్రస్థానంలో నిలబెట్టాలే చర్యలు తీసుకోనున్నారు. స్థిరమైన పర్యాటకాభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. బాధ్యతాయుతమైన పర్యాటకానికి శ్రీకారం చుట్టారు. రివర్ క్రూయిజ్‌లు, ఆధ్యాత్మిక పర్యాటకం, ఎకో, వెల్‌నెస్, హెరిటేజ్, అడ్వెంచర్, బీచ్ టూరిజంలను అభివృద్ధి చేయనున్నారు. విశాఖపట్టణం, తిరుపతి,








అరకు వ్యాలీ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, గండికోట ప్రాంతాల్లో యాంకర్ హబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 25కు పైగా థీమాటిక్ సర్క్యూట్‌లు.. అం దులో 2 బుద్దిస్ట్ సర్క్యూట్‌లు, 10 టెంపుల్ సర్క్యూట్‌లు, 5 బీచ్ సర్క్యూట్‌లు, 4 రివర్ క్రూయిజ్ సర్క్యూట్‌లు, 3 ఎకో టూరిజం సర్క్యూట్‌లు, 2 సీ క్రూయిజ్ సర్క్యూట్‌లు, సీప్లేన్ సర్క్యూట్‌లు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో 40 బౌద్ధ స్మారక చిహ్నాలు, చారిత్రక మహాయాన బౌద్ధ మతం యొక్క జన్మస్థలంగా ప్రాముఖ్యత, గొప్ప బౌద్ధ వారసత్వంను, చారిత్రక, పురావస్తు అభివృద్ధి చేసేందుకు చర్యలు.. అందులో భాగంగా విశాఖపట్టణం, శాలిహుండం, తొట్ల కొండ, బొజ్జన కొండ, అమరావతి స్థూపం, ఉండవల్లి గుహలు, నాగార్జున కొండ ప్రధానమైనవి. ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌లో భాగంగా స్థానికంగా ఉన్న జ్యోతిర్లింగాలు, శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు తదితర ఆలయాలు కలిసేలా సర్క్యూట్‌లు.. సింహాచలం, శ్రీశైలం, అహోబిలం, అన్నవరం, తిరుపతి, కాణిపాకం, లేపాక్షి, విజయవాడ, ద్వారకాతిరుమల, శక్తి పీఠాల అభివృద్ధి చేయనున్నారు.

# అనంతపురంలో నాగుపాము హల్‌చల్

**అనంతపురం,డిసెంబర్11 తెలుగు వెలుగు:**



అనంతపురం నగర శివారుల్లోని టీవీ టవర్ సమీపంలో ఓ మందుబాబు నాగుపాముతో ఆటలాడుతూ హల్‌చల్ చేశాడు. కదిరి-అనంతపురం హైవే పక్కన కూర్చొని పామును చేతిలో పట్టుకోవడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. పాము పడగ విప్పగా చేత్తో అటూ ఇటూ ఆడిస్తూ పట్టుకున్నాడు. మెడలో వేసుకుని అటూ ఇటూ తిరిగాడు. దగ్గరకు వస్తే పాము విసిరేస్తానంటూ స్థానికులను భయపెట్టాడు. అయినా ఆ పాము ఇతడిని కాటు వేయకపోవడం గమనార్హం. ఇంతలో కొంత మంది మందుబాబును మందలించి పామును సమీపంలోని చెట్లపొదల్లోకి విడిచి పెట్టేలా చేయించారు.

# మంచిర్యాల జిల్లాలో విషాదం

## అప్పుల బాధతో పురుగుల మందు తాగిన కుటుంబం

## ముగ్గురు మృతి... మరొకరి పరిస్థితి విషమం

**మంచిర్యాల, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

అప్పుల బాధతో ఓ కుటుంబం పురుగుల మందు తాగటంతో ముగ్గురు మృతి చెందగా.. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన మంగళవారం జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేటలో మంగళవారం చోటు చేసుకున్నది. మొండయ్య (55) అనే రైతు అప్పుల బాధతో భార్య శ్రీదేవి (50), కూతురు చైతన్య (22), కొడుకుతో కలిసి పురుగుల మందు తాగారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత వారిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మొండయ్య, భార్య శ్రీదేవి, కూతురు చైతన్య ప్రాణాలు కోల్పోయారు. కొడుకు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం అలుముకున్నది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అప్పుల బాధ భరించలేక ఉసురు తీసుకోవడంతో పలువురు కన్నీటి పర్యంతయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# నా తండ్రి మాటే నాకు వేదవాక్కు : మంచు విష్ణు

**హైదరాబాద్, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

తన తండ్రి మోహన్ బాబు చెప్పినందుకే.. ఇంట్లోకి వచ్చిన వారందరినీ బయటికి గెంటేశానని, ఆయన చెప్పిందే తనకు వేదవాక్కు అని నటుడు, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన తండ్రి అనుమతి లేకుండా ఎవరూ ఇంట్లోకి వెళ్లకూడదని చెప్పారు. మీడియాతో మాట్లాడాలని తన తండ్రి నమస్కరిస్తూ వచ్చే సమయంలో అంతా తోసుకుంటూ రావడం వల్ల.. ఒక తండ్రిగా ఆయన రియాక్ట్ అయ్యారని పేర్కొన్నారు.




# వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి

## కోర్టులను సూచించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

వరకట్న వేధింపుల కేసుల్లో కోర్టులు అప్రమత్తంగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా చూడాలని చెప్పింది. భర్త తరపు వారిని ఇరికించే ధోరణులు కనిపిస్తున్న నేపథ్యంలో చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా.. అమాయక కుటుంబ సభ్యులు అనవసర ఇబ్బందులు పడకుండా జాగ్రత్తపడాలని చెప్పింది. ఫ్యామిలీ వివాదాల కారణంగా తలెత్తే క్రిమన్ కేసుల్లో నిర్దిష్ట ఆరోపణలు లేకుండా కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించడాన్ని ప్రారంభంలోనే అడ్డుకోవాలని జస్టిస్ బీవీ నాగరత్న, ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. భార్యాభర్తల మధ్య విభేదాల కారణంగా గృహ సంబంధిత వివాదాలు తలెత్తిన సమయంలో భర్త కుటుంబ సభ్యులందరినీ ఇరికించే ప్రయత్నం తరచుగా జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమేనని.. న్యాయపరంగా ఇది రుజువైందని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి పరిస్థితిలో చట్టాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా అమాయకులు ఎవరూ చిక్కుకోండా కోర్టులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పింది. భర్తతో పాటు ఆయన అతడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై భార్య దాఖలు చేసిన ఓ వరకట్న వేధింపుల కేసును కొట్టివేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. అయితే, ఆ ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది.



# ఢిల్లీలో దారుణంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

## అధ్వాన స్థితిలో గాలిలో నాణ్యత

**న్యూఢిల్లీ, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీ, జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ ఉదయం రాజధానిలో ఉష్ణోగ్రతలు 4.9 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు. నిరాశ్రయులు నైట్ షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్నారు.చలికి తోడు ఢిల్లీలో వాయు కాలుష్యం అధ్వాన స్థితిలోనే కొనసాగుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. ఇవాళ ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 209గా నమోదైంది. ఆనంద్ విహార్ ప్రాంతంలో ఏక్యూఐ 218గా, అశోక్ విహార్‌లో 227, ద్వారకాలో 250, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 218గా నమోదయ్యాయి. ఇక ఆయా నగర్‌లో 148, బురారీ క్రాసింగ్ వద్ద 187, ఛాందినీ చౌక్ ప్రాంతంలో 181, డీటీయూలో 165గా ఏక్యూఐ నమోదైనట్లు సీపీసీబీ తెలిపింది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్లు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.



# ఏపీలో పది పరీక్షల షెడ్యూల్ విడుదల

## మార్చి 17నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు

**అమరావతి, డిసెంబర్11తెలుగు వెలుగు:**

ఏపీలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి షెడ్యూల్ ను ప్రభుత్వం విడుదల చేసింది. మార్చి 2025, పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ ను విడుదల చేసినట్లు మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. విద్యార్థులు పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ విడుదలైనందున, బాగా చదివి ఉన్నత మార్కులు సాధించాలని లోకేష్ ఆకాంక్షించారు. మార్చి 17వ తేదీ నుండి ప్రారంభమయ్యే పరీక్షలు, మార్చి 31వ తేదీతో ముగియనున్నాయి. మార్చి 17న తెలుగు, 19న హిందీ, 21న ఇంగ్లీష్, 24 లెక్కలు, 26 ఫిజికల్ సైన్స్, 28 బయోలాజికల్ సైన్స్, 31 సోషియల్ సబ్జెక్టుల పరీక్షలను ఆయా తేదీలలో నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుండి 12.45 నిమిషాల పాటు పరీక్ష సమయం ఉంటుందని, ఈ విషయాన్ని విద్యార్థులు సైతం గమనించాలని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది.

# బలపడిన అల్పపీడనం..

## మరికొన్ని గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం

## నేడు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడి

## ఏపీలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**అమరావతి, డిసెంబర్11తెలుగు వెలుగు:**

తెలంగాణలో ఆరెంజ్ అలర్ట్ జారీతీవ్ర అల్పపీడనం పశ్చిమ, వాయువ్య దిశగా ప్రయాణించి రానున్న 24 గంటల్లో శ్రీలంక, తమిళనాడు తీరాల వైపు కదులుతూ కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. తీవ్ర అల్పపీడనం మరికొన్ని గంటల్లో వాయుగుండంగా మారనుంది, దీని ప్రభావంతో ఏపీ, తమిళనాడు, యానాంలతో రెండు నుంచి మూడు రోజులపాటు కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు కురవనుండగా, మరొకన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. నైరుతి బంగాళాఖాతంలోని అల్పపీడనం తీవ్రరూపం దాల్చింది. మరికొన్ని గంటల్లో తీవ్ర అల్పపీడం ప్రభావంతో డిసెంబర్ 12న గురువారం నాడు ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు కర్నూలు, నంద్యాల, శ్రీ సత్య సాయి, అనంతపురం, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. వీటిని ఆనుకున్న ఉన్న జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడతాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. రైతులు ధాన్యం తడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాటిపై కప్పి ఉంచాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో ఉన్న ధాన్యం నిల్వలను జాగ్రత్త చేసుకోవాలన్నారు. తెలంగాణలో కొన్ని రోజులుగా చలి తీవ్రత తగ్గింది. నిన్నటి నుంచి చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని రోజుల కిందట 10 కిందకి దిగొచ్చిన కనిష్ట ఉష్ణోగ్రతలు మళ్లీ దాదాపు 20 డిగ్రీలుగా నమోదయ్యాయి. అయితే మంగళవారం నాడు తెలంగాణలో రాత్రి ఉష్ణోగ్రతలు దిగొచ్చాయి. ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఖమ్మంలో 33.6, భద్రాచలంలో 32 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం పొగమంచు కారణంగా చలి తీవ్రత అధికం కానుంది. వాయుగుండంగా మారనుంది. దీని ప్రభావంతో డిసెంబర్ 12న వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది.ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో రాత్రివేల ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ కేంద్రం సూచించింది. హైదరాబాద్‌లో వాతావరణంలో అంతగా మార్పులు లేవు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం పూట పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని నగర వాసులు చలి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో గరిష్ట ఉష్ణోగ్రత 29.8 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోత్ర 17.7 డిగ్రీలు నమోదు కాగా, గాలిలో తేమ శాతం 59 గా ఉందని తెలిపారు.



# ఏపీలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం తీపి కబురు

## వైసీపీ ప్రభుత్వంలో రద్దు చేసిన పథకాల పునరుద్దరణ

## బేడ్కర్ విద్యా దీవెన పథకం, రద్దైన పథకాల పునరుద్ధరణ

## త్వరలో పునరుద్ధరించేందుకు రంగం సిద్ధం

**అమరావతి, డిసెంబర్11తెలుగు వెలుగు:**

రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి అందిస్తామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ తిరిగి పునరుద్దరిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. గత ప్రభుత్వం కమిటీ హాల్స్ ను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారని, రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్స్ ను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని క్రిస్టియన్స్ అందరికీ క్రిస్మస్ కానుక అందిస్తామన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని కూడా పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలో రూ. 340 కోట్లతో నూతన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను నిర్మిస్తామన్నారు.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డిసెంబర్, జనవరి నెలలోనే రుణాలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ని మూడు ముక్కలు చేసి నిధులు అందివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. లిడ్ కాప్ కు నిధులు అందించి రుణాలు అందిస్తామన్నారు. విజయవాడ ఆటోనగర్ లో విలువైన భూములను అన్యాక్రాంతం చేశారని, అక్కడ పిపిపి మోడల్ లో వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ రిపేరుకు రూ.140 కోట్లు కేటాయించినట్టు తెలిపారు.ఐదు నెలల పాలనలో హాస్టల్ విద్యార్థులకు కార్పొరేట్ వైద్యం అందించి, వారి ఆరోగ్యానికి కాపాడే చర్యలు తీసుకున్నట్టు వివరించారు. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయిస్తే గత ప్రభుత్వం స్థలాన్ని మార్చి విజయవాడ స్వరాజ్ మైదానంలో ఆ విగ్రహం పెట్టారన్నారు.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాజెక్టుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న హాల్స్, తదితర పనులను పూర్తి చేస్తామన్నారు.. విజయవాడ నగరంలో ఉన్న హాస్టల్స్ రిపేర్ కి రూ. 42 లక్షల నిధులు కేటాయించామన్నారు.గత ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన హాస్టల్ బకాయిలను కూడా చెల్లించకుండా విద్యార్థులను పట్టించుకోలేదని, విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా డిసెంబర్ నెలలోనే బకాయిలు చెల్లిస్తామన్నారు. నాణ్యతతో కూడిన యూనిఫామ్స్, బ్యాగులను పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందిస్తామన్నారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు శానిటేషన్ కి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు.. రాబోయే కాలంలో సాంఘిక సంక్షేమ శాఖ లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తామన్నారు.



# సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా నాగబాబు..!

**అమరావతి, డిసెంబర్11 తెలుగు వెలుగు:**

ప్రముఖ నటుడు, మెగా బ్రదర్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో కీలక పదవి వరించిన విషయం తెలిసిందే. ఏపీ కేబినెట్‌లో ఆయనకు చోటు లభించింది. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు రెండు రోజుల క్రితం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఏ మంత్రిత్వ శాఖ కేటాయిస్తారనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం అటు సినీ, ఇటు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. అయితే, తాజాగా అందుతున్న సమాచారం మేరకు నాగబాబుకు సినిమాటోగ్రఫీ శాఖను కూటమి ప్రభుత్వం అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం జనసేన పార్టీ నేత కందుల దుర్గేశ్ ఈ శాఖను నిర్వర్తిస్తున్నారు. దీంతోపాటు టూరిజం శాఖ కూడా దుర్గేశ్ వద్దే ఉంది. అయితే, దుర్గేశ్ నుంచి సినిమాటోగ్రఫీ శాఖను నాగబాబుకు అప్పగించాలని కూటమి ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. దుర్గేశ్ సొంత పార్టీ నేతే కావడంతో ఆయన నుంచి ఈ శాఖను నాగబాబుకు బదిలీ చేయడం సులభతరం అవుతుందనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇక చిత్రపరిశ్రమకు చెందిన నాగబాబుకు ఈశాఖ కేటాయించడం వల్ల ఇటు ఇండస్ట్రీ, అటు ప్రభుత్వం మధ్య వారధిగా ఉంటారని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో గనుల శాఖ ఇస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ అంశంపై మరో రెండు లేదా మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలి...

## కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

చౌడేశ్వరి మాత అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని బాగ్ అమీర్ లో అంకుర్ హాస్పిటల్ వెనుక యాదవ సంఘం ఆధ్వర్యంలో చౌడేశ్వరి మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భక్తులతో కలిసి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి...

## కార్పొరేటర్ దొడ్ల

**తెలుగు వెలుగు ప్రతినిధి**

డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆదేశించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉష ముళ్ళపూడి రోడ్డు లోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు అలుగు వరకు రూ.2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన వరద నీటి కాల్వ మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణం పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, అవసరమగు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతలలోని నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా సన్నద్ధం కావాలని అన్నారు. ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముంపుకు గురికాకండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, రాజు గౌడ్, ఏ ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇదెక్కడి ధర్మం..ఇదెక్కడి నీతి


**తెలుగు వెలుగు ప్రతినిధి**

మ ఎజెండా అమలుకు అడ్డొచ్చిన ఎవరినీ బీజేపీ, సంఘ్ పరివార్ సులభంగా వదిలిపెట్టదు. అది ఎలా వేటాడి ..వేధిస్తుందో చెప్పటానికి గుజరాత్ మాజీ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్ ఉదంతం పెద్ద ఉదాహరణ. 27 సంవత్సరాల క్రితం పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిని నేరం ఒప్పుకోవాలని ప్రమాదకర ఆయుధాలతో, కరెంట్ షాక్‌లతో టార్చర్ పెట్టారన్న కేసులో సంజీవ్ భట్‌ను నిర్దోషిగా గుజరాత్‌లోని పోర్‌బందర్ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఇటీవల ప్రకటించింది. ప్రాసిక్యూషన్ సందేహింపజాలని సాక్ష్యాధారాలు చూపలేక పోయిందని, ఒక ప్రభుత్వ అధికారి ప్రాసిక్యూషన్‌కు సరైన అనుమతి తీసుకోలేదని కోర్టు తప్పుబట్టింది. కాగా రెండున్నర దశాబ్దాలకు పైన తనపై నమోదైన అభియోగాలు తప్పుడువని నిరూపించుకోడానికి పోలీస్ అధికారి భట్

పడ్డ వ్యయప్రయాసలు, ఎదుర్కొన్న మానసికవ్యథ మాటల్లో చెప్పలేం. ఇక్కడితోనే న్యాయ పోరాటం ఆగిపోయిందని, భట్ పూర్తిగా బయటపడ్డారనుకోవడానికి వీల్లేదు.

ఎంతటి వారినైనా బీజేపీ కేసుల్లో ఎలాఇరికిస్తుందో భట్ కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే అర్థమవుతుంది. 1994లో ఆర్‌డిఎక్స్, ఇతర భయంకర అక్రమ ఆయుధాల ల్యాండింగ్‌పై పోలీసులు 22 మందిపై టాడా కేసు పెట్టి అరెస్ట్ చేశారు. అహ్మదాబాద్ సబర్మతి జైలులో ఉన్న నరన్ జాదవ్, ఇతర నిందితులను 1997లో పి.టి. వారెంట్‌పై పోర్‌బందర్‌కు విచారణకై తరలించారు. అక్కడ పోలీస్ కస్టడీలో నేరం ఒప్పుకోవాలంటూ ఎస్‌పిగా ఉన్న భట్, కానిస్టేబుల్ వాజుభాయి చౌ తమను టార్చర్ చేశారని నిందితుడు నరన్ జాదవ్ మేజిస్ట్రేట్కు ఫిర్యాదు చేశాడు. విచారణ తరువాత 2013లో భట్, చౌలపై ఎఫ్ఐఆర్ నమోదుకు మేజిస్ట్రేట్ ఆదేశించారు. తీర్పు వచ్చేలోపు కానిస్టేబుల్ చౌ చనిపోయాడు. టాడా కేసులోని నిందితుడి ఫిర్యాదుపై ఇన్నేళ్లు ఒక ఐపిఎస్ అధికారిపై కేసు నడవడం స్థానిక బీజేపీ ప్రభుత్వ ప్రోద్బలం లేకుండా అసంభవం. 61 సంవత్సరాల మాజీ ఐపిఎస్ మరో రెండు కేసుల్లో శిక్ష పడి రాజ్‌కోట్ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. ఇవి కూడా బీజేపీ వెనుకుండి బనాయించిన కేసులే. ంజీవ్‌భట్‌పై బీజేపీకి ఎందుకంత కక్షనో అర్థం కావాలంటే కాస్త వెనక్కి వెళ్లాలి.

అయోధ్య రామమందిర నిర్మాణం కోసం 1990లో ఎల్‌కె అద్వానీ చేపట్టిన దేశవ్యాప్త రథయాత్రను నిలిపేశాక గుజరాత్‌లో పెద్దఎత్తున మత ఘర్షణలు రేగాయి. జామ్‌జోథ్‌పూర్ బంద్‌లో ఘర్షణలు సృష్టిస్తున్న 150మందిని పోలీస్ అధికారిగా ఉన్న భట్ అదుపులోకి తీసుకున్నారు. వారిని విడిచిపెట్టాక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు చనిపోయారు. దాన్ని లాకప్ మరణంగా చిత్రీకరించడంతో ఆ కేసులో భట్ జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. రాజస్థాన్‌కు చెందిన ఒక లాయర్‌ను 1996లో డ్రగ్స్ కేసులో ఇరికించిన కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నారు. 2002లో గుజరాత్ మత ఘర్షణల విషయంలో అబద్ధపు సాక్ష్యాలు సృష్టించారన్న కేసులో సామాజిక ఉద్యమకారిణి తీస్తా సెతల్వాద్, నాటి డీజీపీ శ్రీకుమార్‌తో పాటు భట్ కూడా నిందితుడు. అన్నింటికీ మించి 2002లో గోద్రా అనంతర మారణకాండకు అప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ ప్రమేయం ఉందని భట్ అఫిడవిట్ ఇవ్వగా సిట్ తోసిపుచ్చింది. ఈ కోపంతో భట్‌ను ఏవో సాకులు చెప్పి సర్వీస్ నుంచి 2015లో గుజరాత్ ప్రభుత్వం సస్పెండ్ చేయగా, కేంద్రహోం మంత్రిత్వశాఖ ఏకంగా సర్వీస్ నుంచి



తొలగించింది. న్యాయంకోసం భట్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. బీజేపీ, మోడీ తో పెట్టుకుంటే ఇలా ఉంటుందని భట్ జీవితం ద్వారా తెలుస్తుంది. పైశాచికంగా సామూహిక లైంగికదాడికి గురై, కుటుంబాన్ని కోల్పోయిన బిల్కిస్‌బానో కేసులో శిక్ష అనుభవిస్తున్న ముద్దాయిలకు క్షమాభిక్ష పెట్టగలరు. భీమాకోరేగావ్ వంటి కేసుల్లో ఏళ్లకు ఏళ్లు బెయిల్ రాకుండా అడ్డుకోగలరు. తమ దారికి రాని భట్ వంటి అధికారులను వేధించగలరు. ఇదెక్కడి ధర్మం...ఇదెక్కడి నీతి!

# తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు%ొ%ఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా. తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్యమాభివందనాలు తెలిపారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. కోటి రూపాయల కన్నా, కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న, బతుకమ్మను తీసేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడమే అని, ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరిస్తూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి హృదయపూర్వక ఉద్యమాభినందనలు తెలుపుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చటం అంటే తెలంగాణ ప్రతీకలను మార్చటమేనని, శిల్పుల గిరాకీ కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు అదే శిల్పులు 'నాడు కేసీఆర్ ప్రభుత్వంతో ఖర్చుపెట్టించారు..ఈనాడు ఈ ప్రభుత్వంతో ఖర్చుపెట్టిస్తున్నారు' అని వాపోయారు. తెలంగాణ సాంస్కృతిక సోయిలేనివాళ్లే వెయ్యేండ్ల బతుకమ్మను లేకుండా చేశారని మంగళవారం ఆయన 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తేల్చిచెప్పారు. రాష్ట్రంలో మరోసారి ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో 30 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. అయినా విషాహారం సంఘటనలు మళ్లీ ఎందుకు జరుగుతున్నాయి సీఎం రేవంత్ రెడ్డి గారూ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మీ అసమర్థత బయటకు వస్తదనే కదా గురుకుల బాటలో మేము పాఠశాలలను తనిఖీ చేస్తే మా మీద కేసులు పెట్టి మీ మతిలేని మంత్రులను, ఎమ్మెల్యేలను మా పై ఉసిగొల్పింద్రు? మీకు చేతకాక పోతే గద్దె దిగండి కానీ, దయచేసి మా పేద పిల్లలను విషాహారంతో చంపకండి అని రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

## ఈవీఎంలపై ఇండియా కూటమి

# ఆరోపణలు..


మొదటిపేజీ తరువాయి

మహారాష్ట్రలోని హడప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్సీపీ-శరద్ పవార్ నేత ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడికి అనూహ్య పరాభవం ఎదురైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్టు కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరోపణలు ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థిస్తోంది. సమర్థవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది. తమరు ఓడిపోతేనే సందేహాలా?, గెలిచినప్పుడు ట్యాంపరింగ్ జరగలేదా? అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించారు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీంకోర్ట్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

# ప్రజలు కోరుకుంటే ఇంటెలిజెన్స్‌పై చట్టాలు తేస్తాం :

## కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, డిసెంబర్11 తెలుగు వెలుగు:**



ఒకవేళ దేశ ప్రజలు కోరుకుంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై చట్టాలను రూపొందిస్తామని కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇవాళ లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అకోలాకు చెందిన బీజేపీ ఎంపీ అనుప్ ధోత్రె ఆ ప్రశ్న వేశారు. కీలక రంగాల్లో ఏఐ డెవలప్మెంట్ గురించి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వెల్లడించాలని ఆయన కోరారు. ఆ ప్రశ్నకు సమాధానంగా కావాలంటే ఏఐ చట్టాలను తీసుకువస్తామని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. నైపుణ్యాభివృద్ధి గురించి మాట్లాడుతూ.. టెక్నాలజ అంటే పేద ప్రజలు వాడేది కాదు అన్నట్లు కాంగ్రెస్ వ్యవహరించిందని మంత్రి పేర్కొన్నారు. నైపుణ్య శిక్షణ కోసం 8.6 లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నట్లు మంత్రి చెప్పారు. దేశవ్యాప్తంగా టెక్నాలజీని ప్రజాస్వామ్య పరచడమే ప్రధాని మోదీ ఉద్దేశమని మంత్రి వైష్ణవ్ చెప్పారు.

# ఆన్‌లైన్‌లో భద్రాచలం రామాలయ ఉత్తరద్వార దర్శన టిక్కెట్లు

**భద్రాచలం, డిసెంబర్11తెలుగు వెలుగు:**

భద్రాచలం రామాలయంలో నిర్వహించే ఉత్తర ద్వార దర్శనం ఆన్‌లైన్ టిక్కెట్లు నేటి నుంచి అందుబాటులోకి రానున్నాయి. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో డిసెంబర్ 31 నుంచి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఈవో రమాదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 10న ఉదయం 5 నుంచి 6 గంటల వరకు ఉత్తర ద్వారదర్శం పూజ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ పూజల్లో పాల్గొనేందుకు 4 వేల మందికి అవకాశం కల్పిస్తారు. ఉత్తర ద్వార దర్శనం సెక్టార్ టికెట్లను భక్తులు కొనుగోలు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఉత్తర ద్వార దర్శనం పూజల కోసం రూ.2 వేలు, రూ.1,000, రూ.500, రూ. 250 టికెట్లు విక్రయిస్తారు. 11వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో వీటిని అందుబాటులో ఉంచుతారు.

## రాజీవ్ సివిల్స్

# అభయ హస్తం సాయం

మొదటిపేజీ తరువాయి

సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్? ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకెషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్? క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్ కు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నారు. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయం, ధోల్పూర్ హౌస్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ-110069లో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690